Follow: @ANNTELUGU

ANN తెలుగు

11-08-2025

# మహా పత్రిక

సోమవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 248 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




టాప్ న్యూస్

## డిజిటల్ ఓటర్ లిస్ట్‌ను బయటపెట్టాలి



- బీజేపీ, ఈసీ కుమ్మక్కై భారీ మోసానికి పాల్పడ్డారు
- ఆధారాలు ఉన్నాయి.. ఓట్ల దొంగతనంపై పోరాడుతాం
- నిష్పాక్షికమైన ఎన్నికలకు స్వచ్ఛమైన ఓటరు జాబితా అవసరం
- ఎన్నికల కమిషన్‌పై రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు

02

## మల్లారెడ్డి యూటర్న్!



- హే.. నేను అలా అనలేదు.. ఫ్లోలో వచ్చింది అంతే
- రాజకీయాల్లో రిటైర్మెంట్ ఉండదు.. నాకూ ఉండదు
- 24 గంటల్లోనే మాట మార్చిన మాజీ మంత్రి

02

## రోజా అరెస్ట్‌కు రంగం సిద్ధం



- ఆడుదాం ఆంధ్రాపై విజిలెన్స్ రిపోర్ట్
- నేడు సర్కారుకు నివేదిక

02

SRI GOLD
TRUSTED GOLD BUYERS

| బంగారం ధరలు | |
|---|---|
| 24 క్యారెట్ | 1,03,040 |
| 22 క్యారెట్ | 94,450 |
| సిల్వర్ (కేజీ) | 1,17,000 |

# రంగంలోకి సీఎం రేవంత్

## అక్కా నేనున్నా.. అధైర్యపడొద్దు

### హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఆకస్మిక పర్యటన

- అమీర్‌పేట్ గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన
- స్థానికులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ముఖ్యమంత్రి
- వరద నివారణకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని బాధితులకు భరోసా
- సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

**హైదరాబాద్, మహా:** హైదరాబాద్‌లో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షా ల కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. దీనికి తోడు వాతావరణ శాఖ మరోసారి భారీ వర్షా లు కురుస్తాయని హెచ్చరించడంతో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రంగంలోకి దిగి నగరంలో నీటి ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి అమీర్‌పేట్‌లోని గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌తో పాటు పలు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. భారీ వర్షా ల వల్ల రోడ్లపైకి చేరిన మురుగునీటిని, డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

02




### శాశ్వత పరిష్కారం చూపిస్తాం..

ఈ క్రమంలో ఓ బాలుడు సీఎంకు అక్కడి వరద సమస్యను సీఎంకు వివరించాడు. జశ్వంత్ అనే బాలుడు 7వ తరగతి చదువుతున్నాడని, తమ ఇంట్లోకి వరద నీరు వచ్చిందని తన పుస్తకాలు అన్నీ తడిచాయని సీఎంకు చెప్పాడు. భవిష్యత్తులో వరద పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి బాలుడికి ధైర్యం చెప్పారు.

## బెంగళూరు మెట్రో ఎల్లో లైన్‌ను ప్రారంభించిన మోదీ

### రైలులో సిద్దూ, డీకేతో కలిసి ప్రయాణం

రూ.15,610 కోట్ల వ్యయంతో బెంగళూరు మెట్రో మూడోఫేజ్



**బెంగళూరు, మహా:** ప్రధాని నరేంద్ర మోదీ బెంగళూరులో పర్యటించారు. బెంగళూరు బెళగావి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. అక్కడి నుంచే వర్చువల్‌గా అమృత్‌సర్ కాట్రా , నాగ్‌పూర్ పుణె వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు జెండా ఊపారు. బెంగళూరుబెళగావి వందేభారత్ రైలులో ప్రయాణించి విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం మెట్రో రైలు ప్రాజెక్టులో భాగంగా.. నగరంలోని ఆర్‌వీరోడ్డు బొమ్మసంద్ర మధ్య ఎల్లో లైన్( 19.15 కిలోమీటర్లు) మార్గాన్ని ప్రారంభించారు.

మిగతా 2లో



## తాత ఎన్టీఆర్ ఆశీస్సులే నాకు శ్రీరామరక్ష

- ఆయన ఆశీస్సులు ఉన్నంత వరకు నన్నెవరూ ఆపలేరు
- వార్ -2 వేడుకలో ఎన్టీఆర్
- హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో వార్-2
- హైదరాబాదులో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్

02

## రాయలసీమ లిఫ్ట్ పూర్తైతే తెలంగాణ ఎడారే

- పోతిరెడ్డిపాడు 11 టీఎంసీ తరలింపుపై ఆగ్రహం
- శ్రీశైలం జలాలపై ఏపీ ఆక్రమణ సహించం
- బనకచర్ల, పోలవరం పై తెలంగాణ కఠిన వైఖరి
- 630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ
- సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలిస్తాం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

02

| స్టాక్ మార్కెట్ | |
|---|---|
| సెన్సెక్స్ ↗ | 79,857.79 |
| నిఫ్టీ ↗ | 24,363.30 |

**ఈరోజు చికెన్ ధరలు**

| 1 కేజీ రిటైల్ ధర | | |
|---|---|---|
| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
| 180 | 220 | 230 |

| హోల్ సేల్ ధర | | |
|---|---|---|
| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
| 160 | 200 | 210 |

**ఈరోజు గుడ్డు ధరలు**

| ఎన్ఈసీసీ గుడ్డు ధర | |
|---|---|
| 1 పీస్ | ట్రే |
| ₹ 4.45 | 133.5 |

| హోల్ సేల్ గుడ్డు ధర | |
|---|---|
| 1 పీస్ | ట్రే |
| ₹ 4.45 | 133.5 |

| రిటైల్ గుడ్డు ధర | |
|---|---|
| 1 పీస్ | ట్రే |
| ₹ 4.72 | 141.55 |



## బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

### పార్టీ కండువా కప్పి స్వాగతించిన రామచందర్ రావు

ఢిల్లీ నుంచి కాదు.. హైదరాబాద్ నుంచి పాలించండి: బిజెపి చీఫ్

నేను అహంకారంతో ఓడితే.. కేసీఆర్ ఎట్ల ఓడిండు? గువ్వల బాలరాజు ఫైర్

**హైదరాబాద్, మహా :** కొద్ది రోజుల క్రితం బీఆర్‌ఎస్ కు రాజీనామా చేసిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరారు. నాంపల్లిలోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షుడు రామచందర్‌రావు బీజేపీ కండువా కప్పి బాలరాజును పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ తో పాటు ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ లతో పాటు పలువురు

మిగతా 2లో

## ఈటల డైరెక్ట్ గా బండి సంజయ్ కు వార్నింగ్ ఇవ్వలేదా?

కోమటిరెడ్డి సీఎం వ్యాఖ్యలు ఖండించడం లేదా?

- బీఆర్ఎస్‌లోనే కాదు అన్ని పార్టీల్లోనూ వివాదాలున్నాయ్
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత
- హెచ్ ఎంఎస్ నేతలతో కీలకభేటీ.. బీఆర్ఎస్ సంఘానికి షాక్

02





# రంగంలోకి సీఎం రేవంత్



(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వరద నీటితో తాము పడుతున్న కష్టాలను స్థానికులు ముఖ్యమంత్రికి వివరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న రేవంత్ రెడ్డి, వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హైదరాబాద్ కమిషనర్‌ను, సిబ్బందిని ఆదేశించారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే తొలగించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అదే సమయంలో, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు, తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

# బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

## పార్టీ కండువా కప్పి స్వాగతించిన రామచందర్ రావు

### ఢిల్లీ నుంచి కాదు.. హైదరాబాద్ నుంచి పాలించండి: బిజెపి చీఫ్

### నేను అహంకారంతో ఓడితే.. కేసీఆర్ ఎట్ల ఓడిండు? గువ్వల బాలరాజు ఫైర్

(మొదటిపేజీ తరువాయి)

సీనియర్ బీజేపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ, ఒకప్పుడు బీజేపీకి రాష్ట్రంలో సున్నా ఓట్లున్నాయన్న బీఆర్ఎస్ పరిస్థితి సున్నాకు చేరిందన్నారు. బీజేపీకి 2023 ఎన్నికల్లో 13.9 శాతం ఓట్లు వచ్చాయని 2024లో 36 శాతం ఓట్లు వచ్చాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోనే కాదు.. ఆ తర్వాత రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలిచింది. చాలా మంది బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారంటూ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కూడా రాంచందర్ రావు వ్యాఖ్యలు చేశారు. సీఎం ఢిల్లీ రాష్ట్రాన్ని పాలించకుండా హైదరాబాద్ లో ఉండి పాలిస్తే బాగుంటుందని చురక అంటించారు. రాష్ట్రం వర్షాలతో వణికి పోతుందని, హైదరాబాద్ వాసులు నరకయాతన పడుతున్నారని, ఈ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం ప్రయత్నిస్తే బాగుంటుందన్నారు. రాహుల్ గాంధీ ఫెయిల్యూర్ నేత అని, రాజకీయాలు చేయడం చేతకాని రాహుల్ ఈసీని విమర్శించడం పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. బీహార్ ఎన్నికల్లో లబ్ధికోసం రాహుల్ గాంధీ కొత్త డ్రామాను మొదలు పెట్టారని దుయ్యబట్టారు. బీహార్ లోనూ యూపీఏ కూటమికి ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. గువ్వల బాలరాజు మాట్లాడుతూ, అన్ని పార్టీలను స్టడీ చేసిన తర్వాతే బీజేపీలోకి చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. సామాన్య కార్యకర్తగా పార్టీలో జర్నీ ప్రారంభిస్తానని, ఎలాంటి పదవుల కోసం వెంపర్లాడబోనని అన్నారు. తెలంగాణ ఎవరి వల్ల వచ్చిందో జనాల్లోకి తీసుకువెళ్లడానికి తాను సిద్ధమన్నారు. బీజేపీలో చేరుతుంటే బీఆర్ఎస్ సోషల్ మీడియాలో తనకు వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారని.. అనవసరంగా బీఆర్ఎస్ చేరికపై చర్చించవద్దని కోరుతున్నానని బాలరాజు అన్నారు. బీఆర్ఎస్ తనపై తప్పుడు ప్రచారాన్ని ఆపకపోతే చట్ట ప్రకారం చర్యలుంచటాయని హెచ్చరించారు. తాను అవకాశవాదిని కాదని,



అవకాశాలను వెతుక్కుంటూ వచ్చిన వాడిని అని గువ్వల బాలరాజు ధీమా వ్యక్తం చేశారు. నాడు బీఆర్ఎస్‌లో చేరమని నన్ను ఎవరు అడగలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లో దళిత వర్గాలకు చోటులేదని విమర్శించారు.

**ఆ రెండు పార్టీలు దోపిడీ చేస్తున్నాయి..**

దశాబ్దాలుగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్నాయని గువ్వల బాలరాజు ఆరోపించారు. దోపిడీని అరికట్టడానికి బీజేపీ పోరాటాలు చేస్తోందన్నారు. దేశ రక్షణ కోసం ప్రధాని మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. మోదీ దేశానికి ఒక ఆర్కిటెక్చర్‌ను అందించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఒక ఇంపోర్ట్ లీడర్ షిప్ కలిగిన పార్టీ అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌లో దళిత వర్గాలకు చోటులేదని విమర్శించారు. రాజకీయంగా తనకు అచ్చంపేట జన్మనిచ్చిందని, కానీ అక్కడి ప్రజలకు చెప్పకుండా రాజీనామా చేసినందుకు క్షమించాలని కోరారు. రాజీనామా చేసిన తరువాత కాంగ్రెస్ నుంచి కూడా పిలుపు వచ్చిందని చెప్పారు.

**అందుకే బీజేపీలో చేరాను..**

రాష్ట్రంలో పొలిటికల్ మాస్టర్ "కీ" బీజేపీ అని అందుకే బీజేపీలో చేరడం జరిగిందని గువ్వల స్పష్టం చేశారు. నిబద్ధతతో కూడిన కార్యకర్తగా బీఆర్ఎస్‌లో పనిచేశానని, కానీ బీఆర్ఎస్‌లో క్రెడిబిలిటీ లేని రాజకీయాలు ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణ సమాజం కేసీఆర్‌కు భిక్ష ఇచ్చిందని, కానీ కేసీఆర్ ఎవరికి భిక్ష ఇవ్వలేదని విమర్శించారు. ప్రజలు ఓట్లేస్తేనే ఎమ్మెల్యే, ఎంపీలుగా గెలుస్తారని ఎవరి భిక్ష వల్ల గెలవరని గువ్వల ఉద్ఘాటించారు. తాను అహంకారంతో ఓడానని కొందరు అంటున్నారని, కేసీఆర్ ఎందుకు ఓడారని ఆయన ప్రశ్నించారు. తనను కేటీఆర్ బచ్చా అంటున్నాడని, ఆయన వయసెంత.. రాజకీయ అనుభవమెంత అని ఆయన అన్నారు.

**నా ఓటమికి వారే కారణం..**

గత ఎన్నికల్లో తన ఓటమి కోసం బీఆర్ఎస్ పెద్దలు ప్రయత్నం చేశారని గువ్వల బాలరాజు మండిపడ్డారు. బీజేపీలో చేరుతానంటే తనపై, తన సతీమణిపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారం కావాలనీ చూస్తోంది, కాంగ్రెస్ మళ్ళీ రెన్యువల్ కావాలని చూస్తోందని చెప్పుకొచ్చారు. ఏది కావాలన్న ఎన్నికలు రావాలి.. ఏదైనా ఎన్నికల్లో తేల్చుకుందామని సవాల్ విసిరారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని అచ్చంపేట నుంచే మొదలుపెడతామని గువ్వల ధీమా వ్యక్తం చేశారు.

# డిజిటల్ ఓటర్ లిస్ట్‌ను బయటపెట్టాలి

- బీజేపీ, ఈసీ కుమ్మక్కై భారీ మోసానికి పాల్పడ్డారు
- ఆధారాలు ఉన్నాయి.. ఓట్ల దొంగతనంపై పోరాడుతాం
- నిష్పాక్షికమైన ఎన్నికలకు స్వచ్ఛమైన ఓటరు జాబితా అవసరం
- ఎన్నికల కమిషన్‌పై రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు




**ఢిల్లీ, మహా:** ఎన్నికల కమిషన్‌ను లక్ష్యంగా చేసుకొని ఎంపీ రాహుల్ గాంధీపై మరోసారి విమర్శలు గుప్పించారు. సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఓ వీడియోను షేర్ చేశారు. 'ఓటు దొంగతనం అనేది ఒక వ్యక్తి, ఒక ఓటు అనే ప్రాథమిక ప్రజాస్వామ్య సూత్రం దాడి. స్వేచ్ఛాయుతమైన, నిష్పాక్షికమైన ఎన్నికలకు స్వచ్ఛమైన ఓటరు జాబితా అవసరం. ఎన్నికల కమిషన్‌కు తమ డిమాండ్ స్పష్టంగా ఉంది. పారదర్శకతను చూపించాలి. డిజిటల్ ఓటర్ లిస్ట్‌ను బయటపెట్టాలి. తద్వారా ప్రజలు, రాజకీయ పార్టీలు దాన్ని స్వయంగా ఆడిట్ చేయాలి. మీరు కూడా మాతో చేరి ఈ డిమాండ్‌కు మద్దతు ఇవ్వొచ్చు. votechori.in/ecdemand వెబ్‌సైట్‌లోకి వెళ్లండి.. లేదంటో 9650003420 నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇవ్వండి' అని రాహుల్ పిలుపునిచ్చారు. ఈ పోరాటం ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికేనని స్పష్టం చేశారు. వీడియోలో బీజేపీ, ఎన్నికల కమిషన్ కుమ్మక్కై ఎన్నికల్లో భారీ మోసానికి పాల్పడ్డారని మరోసారి ఆరోపించారు.

**లక్షకుపైగా ఫేక్ ఓటర్లను గుర్తించాం..**

కర్నాటకలోని ఓ నియోజకవర్గం పరిధిలో ఓటరు విశ్లేషణకు సంబంధించి వివరాలను ఉదహరించారు. బెంగళూరు సెంట్రల్‌లోని కేవలం ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో లక్షకుపైగా ఫేక్ ఓటర్లను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ లోక్‌సభ స్థానం బీజేపీ గెలిచేందుకు సహాయపడిందన్నారు. 70100 సీట్లలో ఇలా జరిగితే ఎలా ఉంటుందో ఊహించుకోవాలని.. ఇది స్వేచ్ఛా ఎన్నికలను నాశనం చేస్తుందన్నారు. తమ వద్ద ఆధారాలు ఉన్నాయని.. ఓట్ల దొంగతనంపై తాము శక్తిమేరకు పోరాడుతామన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు తమతో కలిసి రావాలని కోరారు. ఒక వ్యక్తి పోర్టల్‌లో నమోదు చేసుకునే సమయంలో 'ఓటు దొంగతనం'కు వ్యతిరేకమని పేర్కొంటూ.. అతని పేరుపై ఓ సర్టిఫికెట్ జారీ చేయబడుతుందన్నారు.

# తాత ఎన్టీఆర్ ఆశీస్సులే నాకు శ్రీరామరక్ష

- ఆయన ఆశీస్సులు ఉన్నంత వరకు నన్నెవరూ ఆపలేరు
- వార్ -2 వేడుకలో ఎన్టీఆర్
- హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో వార్-2
- హైదరాబాదులో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్



**హైదరాబాద్, మహా** తన తాత, దివంగత నందమూరి తారక రామారావు ఆశీస్సులు ఉన్నంత వరకు తనను ఎవరూ ఆపలేరని ప్రముఖ కథానాయకుడు ఎన్టీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఆయన కథానాయకుడిగా నటించిన 'వార్ 2' సినిమా ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మాట్లాడుతూ తన సినీ ప్రయాణం, సినిమాకు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ''వార్ 2' సినిమా చేయడానికి కథ ప్రధాన కారణం కాదు. నిర్మాత ఆదిత్య చోప్రా గారు 'నువ్వు ఈ సినిమా చేయాలి, నీ అభిమానులు గర్వపడేలా తీస్తాను' అని నాకు మాట ఇచ్చారు. కేవలం ఆ మాటను నమ్మి ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యాను'' అని ఎన్టీఆర్ స్పష్టం చేశారు. ఈ సినిమాను అద్భుతంగా తీర్చిదిద్దిన దర్శకుడు అయాన్ ముఖర్జీకి, యశ్‌రాజ్ ఫిల్మ్స్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సహనటుడు హృతిక్ రోషన్‌పై ఎన్టీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. ''భారత్‌లోనే గొప్ప నటుడు, డ్యాన్సర్ హృతిక్ రోషన్. 25 ఏళ్ల క్రితం 'కహోనా ప్యార్ హై'లో ఆయన డ్యాన్స్ చూసి మంత్రముగ్ధుడినయ్యాను. అలాంటి వ్యక్తితో కలిసి డ్యాన్స్ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను'' అని అన్నారు. ఇది తన హిందీ సినిమా మాత్రమే కాదని, హృతిక్ చేస్తున్న తెలుగు సినిమా కూడా అని ఎన్టీఆర్ పేర్కొన్నారు.

# బెంగళూరు మెట్రో ఎల్లో లైన్‌ను ప్రారంభించిన మోదీ

## రైలులో సిద్ధూ, డీకేతో కలిసి ప్రయాణం

### రూ.15,610 కోట్ల వ్యయంతో బెంగళూరు మెట్రో మూడో ఫేజ్



(మొదటిపేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. మెట్రోలో ఓ వైపు సీఎం సిద్ధూ, మరోవైపు డీసీఎం శివకుమార్ తో కలిసి సరదాగా ప్రయాణించారు.

**మేకిన్ ఇండియాతో ఆపరేషన్ సింధూర్ విజయం**

పాకిస్థాన్‌ను మట్టికరిపించిన 'ఆపరేషన్ సిందూర్' విజయం వెనుక 'మేక్ ఇన్ ఇండియా', మన సాంకేతికత దాగి ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సరికొత్త భారత్‌ను ప్రపంచం మొదటిసారి చూసిందన్నారు. రూ.15,610 కోట్ల వ్యయంతో బెంగళూరులో మెట్రో మూడో ఫేజ్ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. నవ భారతానికి చిహ్నంగా బెంగళూరు ఎదుగుతోందన్నారు.




# రోజా అరెస్ట్ కు రంగం సిద్ధం

## ఆడుదాం ఆంధ్రాపై విజిలెన్స్ రిపోర్ట్

### నేడు సర్కారుకు నివేదిక

**అమరావతి, మహా:** ఆడుదాం ఆంధ్రా' అవినీతిపై విజిలెన్స్ విచారణ పూర్తి అయింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సోమవారం అందుకు సంబంధించిన నివేదిక సమర్పించనున్నట్లు తెలుస్తుంది. ఆడుదాం ఆంధ్రాలో సుమారు రూ.40 కోట్ల మేర నిధులు దుర్వినియోగం అయినట్టు విజిలెన్స్ విభాగం నిగ్గు తేల్చినట్లు సమాచారం. నివేదిక పరిశీలన అనంతరం ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. క్రీడా మంత్రి రోజా, ఆమె సోదరుడు పాత్రపైనా నివేదికలో పొందుపరిచి అరెస్ట్ కు రంగం సిద్ధం చేశారనే ప్రచారముంది. జగన్ ప్రభుత్వహయాంలో టీడీపీపై రోజా గట్టిగా విరుచుకుపడింది. శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డిపైనా నివేదికలో ప్రస్తావించినట్లు సమాచారం. ఏపీలో వరుస అరెస్ట్‌ల నేపథ్యంలో తర్వాత రోజానే అరెస్ట్ చేయవచ్చన్న ప్రచారముంది. అయితే మహిళానేత కావడంతో విచారణతో సరిపెట్టే అవకాశాలున్నాయని టీడీపీ సన్నిహిత వర్గాలు అంటున్నాయి.

# ఈటల డైరెక్ట్ గా బండి సంజయ్‌కు వార్నింగ్ ఇవ్వలేదా?

## కోమటిరెడ్డి సీఎం వ్యాఖ్యలు ఖండించడం లేదా?

### బీఆర్ఎస్‌లోనే కాదు అన్ని పార్టీల్లోనూ వివాదాలున్నాయ్

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత

### హెచ్ ఎంఎస్ నేతలతో కీలకభేటీ.. బీఆర్ఎస్ సంఘానికి షాక్

**హైదరాబాద్, మహా:** అన్ని రాజకీయ పార్టీలలో ఏదో ఒకటి జరుగుతుందోనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అన్నారు. బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఏదో ఒక మాట మాట్లాడితే అర్ధ గంటలోపల కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఖండన ఇస్తారని అన్నారు. బీజేపీలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఎంపీ ఈటల రాజేందర్ డైరెక్ట్‌గా వార్నిగ్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఇలా అన్ని పార్టీల్లో ఏదో ఒకటి జరుగుతూనే ఉంటుందని, బీఆర్ఎస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అయితే కేటీఆర్‌కు రాఖీ ఎందుకు కట్టలేదనే మీడియా ప్రతినిధుల ప్రశ్నకు సమాధానం చెప్పకుండా కవిత దాటవేశారు. సింగరేణి తెలంగాణకు కొంగు బంగారమని, బొగ్గుబాయి నాడు పట్టేడు అన్నం పెట్టిందని తెలిపారు. సింగరేణి అనేది తెలంగాణకు ప్రకృతి ఇచ్చిన వరమని పేర్కొన్నారు. ఉమ్మడి ఏపీలో తెలంగాణ అనుభవించిన కరువు అందరికి తెలుసునని చెప్పారు. నేడు సింగరేణి ఏరియా మినీ ఇండియాగా మారిందని, తెలంగాణ వచ్చాక సింగరేణిలో పనిచేస్తున్న వారికి డిపెండెంట్ ఉద్యోగాలు వచ్చాయని చెప్పారు. నేడు 40వేల మంది ఉద్యోగులు సింగరేణిలో ఉన్నారని, ఇప్పటివరకు కేవలం 18 నుంచి 20శాతం వరకు బొగ్గు మాత్రమే వెలికితీశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలో అండర్ గ్రౌండ్ మైన్స్ ఓపెన్ చేయాలని కోరారు. ఓపెన్ కాస్ట్‌లతో పెద్ద,పెద్దవాళ్లకు లాభం జరుగుతుందని అన్నారు. సింగరేణి ఉద్యోగులకు ఇన్ కం ట్యాక్స్ రద్దు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నట్టుగా తెలిపారు. ఈ విషయంలో మోదీ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు.

**కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వాలి..**

హెచ్ఎంఎస్ అంటే సుభాష్ చంద్రబోస్ పెట్టిన సంస్థ అని, తెలంగాణలో హెచ్ఎంఎస్ స్వతంత్ర కార్మిక సంఘంగా ఉందని అన్నారు. హెచ్ఎంఎస్‌తో కలిసి



సింగరేణి జాగృతి పనిచేస్తుందని తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం తాము పనిచేస్తామని చెప్పారు. సింగరేణి లాభాలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చూపించిందని ఆరోపించారు. కార్మికులకు గత సంవత్సరం 33 శాతం బోనస్ ఇచ్చారని అన్నారు. ఈసారి దసరాకు కార్మికులకు 35 శాతం సింగరేణి యాజమాన్యం బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో అంతర్గత ఉద్యోగాలను భర్తీచేయాలని కవిత డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కళ కోసం పోరాటం చేయనున్నట్టుగా చెప్పారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వాలని కోరారు. సింగరేణిలో లిబరల్, లెఫ్ట్ సంఘాలు ఏకతాటిపైకి వచ్చాయని, రాబోయే రోజుల్లో వారితో కలిసి పనిచేస్తామని తెలిపారు. సింగరేణిలో నేడు పొలిటికల్ అవినీతి ఎక్కువ అయిందని ఆరోపించారు. జైపూర్ పవర్ ప్లాంట్, సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణాల్లో అంచనాలు భారీగా పెంచారని విమర్శించారు. సింగరేణిని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. దసరా తర్వాత సింగరేణి బొగ్గు గనుల ప్రాంతాల్లో జాగృతి, హెచ్ఎంఎస్ కలిసి యాత్ర నిర్వహించి కార్మికులకు భరోసా కల్పిస్తాయన్నారు.


# మల్లారెడ్డి యూటర్న్!

- హే.. నేను అలా అనలేదు.. ఫ్లోలో వచ్చింది అంతే
- రాజకీయాల్లో రిటైర్మెంట్ ఉండదు.. నాకూ ఉండదు
- 24 గంటల్లోనే మాట మార్చిన మాజీ మంత్రి

**హైదరాబాద్, మహా:** రాజకీయాల నుంచి తాను తప్పుకోవడం లేదని, చివరి వరకు క్రియాశీల రాజకీయాల్లోనే కొనసాగుతానని తన రాజకీయ భవిష్యత్తుపై మాజీ మంత్రి మల్లారెడ్డి ఒక్క ప్రకటనతో తెరదించారు. 'జపాన్‌లో ప్రజలకు ఏ విధంగా అయితే రిటైర్మెంట్ ఉండదో, నాకు కూడా రాజకీయాల్లో రిటైర్మెంట్ లేదు' అంటూ ఆయన ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. తనకు ఇప్పుడు 73 ఏళ్లని, ఇంక రాజకీయమే వద్దనుకుంటున్నానని మల్లారెడ్డి శనివారం వ్యాఖ్యానించాడం చర్చనీయాంశంగా మారింది. ముమ్మందు పూర్తిస్థాయిలో తన విద్యా సంస్థల విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తానని అన్నారు. అయితే ఆదివారం ఆయన తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు. తాజాగా ఓ జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఎప్పుడూ చెప్పలేదని ఆయన తెలిపారు. 'నేను నా విద్యాసంస్థలను దేశవ్యాప్తంగా విస్తరిస్తానని చెప్పాను. అంతేకానీ, రాజకీయాలను వదిలేస్తానని అనలేదు. నా మాటలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారు' అని ఆయన వివరించారు. తన వ్యాపార ప్రణాళికలను రాజకీయాలకు ముడిపెట్టవద్దని ఆయన సూచించారు.అదే సమయంలో, పార్టీ మార్పుపై వస్తున్న వదంతులను కూడా ఆయన తీవ్రంగా ఖండించారు. తాను బీజేపీ లేదా టీడీపీలోకి వెళ్తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని తేల్చిచెప్పారు. 'నేను బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు. ఇదే పార్టీలో కొనసాగుతాను' అని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ప్రకటనతో తన రాజకీయ ప్రస్థానంపై నెలకొన్న అన్ని అనుమానాలకు మల్లారెడ్డి ముగింపు పలికినట్లయింది.

# రాయలసీమ లిఫ్ట్ పూర్తైతే తెలంగాణ ఎడారే

- పోతిరెడ్డిపాడు 11 టీఎంసీ తరలింపుపై ఆగ్రహం
- శ్రీశైలం జలాలపై ఏపీ ఆక్రమణ సహించం
- బనకచర్ల, పోలవరం పై తెలంగాణ కఠిన వైఖరి
- 630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ
- సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలిస్తాం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం, మహా:** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తయితే, తెలంగాణకు కృష్ణా జలాలపై పెద్ద ముప్పు వాటిల్లుతుందని భట్టి విక్రమార్క స్పష్టంగా హెచ్చరించారు. శ్రీశైలం రిజర్వాయర్ నుండి రోజుకు 11 టీఎంసీలు పోతిరెడ్డిపాడు ద్వారా తరలిస్తే, కేవలం 25 రోజుల్లోనే రిజర్వాయర్ ఖాళీ అవుతుందని, దీనివల్ల నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల రైతాంగానికి తాగునీరు, సాగునీటి లోటు తీవ్రతరం అవుతుందని తెలిపారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని వంగవీడులో ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక అభివృద్ధి అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. రూ. 630.30 కోట్లతో 33 వేల ఎకరాలకు సాగునీరు అందించే జవహర్ ఎత్తిపోతల పథకంకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ శ్రీశైలం ఎగువ భాగంలో రోజుకు 11 టీఎంసీల నీటిని తరలించే పోతిరెడ్డిపాడు ఎత్తిపోతలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలా నీటిని తరలించడం వల్ల నల్లగొండ, ఖమ్మం జిల్లాల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని, కేవలం 25 రోజుల్లో శ్రీశైలం ప్రాజెక్టు ఖాళీ అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బనకచర్ల అడ్డుకట్టను తాము ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రంతో, న్యాయస్థానాలతో పోరాడి బనకచర్లను అడ్డుకున్నారని, అందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. గోదావరి ఎగువ ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత, నీటి వాటాలు తేలిన తర్వాతే బనకచర్ల గురించి చర్చించాలని అన్నారు. పోలవరం ప్రాజెక్టుపై మాట్లాడుతూ, గిరిజనులపై ప్రేమ ఉంటే ఆంధ్రప్రదేశ్ సీఎం పోలవరం ఎత్తు తగ్గించి, ముంపు నుంచి రెండు లక్షల ఎకరాలను కాపాడాలని డిమాండ్ చేశారు. భద్రాచలం డివిజన్‌లోని ఏడు మండలాలను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం నుంచి మినహాయించిందని, అయితే తరువాత బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలు ఆర్డినెన్స్ తీసుకొచ్చి గిరిజనుల భూములను పోలవరానికి ధారాదత్తం చేశాయని ఆరోపించారు. జవహర్ ఎత్తిపోతల పథకం గురించి మాట్లాడుతూ, పదేళ్లపాటు ఈ పథకం కోసం పోరాడినా టీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో **రూ. 600 కోట్ల నిధులతో 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ పథకానికి అనుమతులు లభించాయని తెలిపారు. ఈ సందర్భంగా, ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలోని పది స్థానాలకు తొమ్మిది చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. సాగర్ నీళ్లు అందకపోతే రైతులు మళ్లీ జొన్నలు, కందులు పండించాల్సిన పరిస్థితి వస్తుందని భట్టి విక్రమార్క అన్నారు.

# నగరంలో కబ్జాలపై స్పెషల్ ఫోకస్!

## ప్రజల కోసం అప్రమత్తంగా పని చేయాలి

**వర్షా కాలం పూర్తి అయ్యే వరకూ ప్రతిక్షణం అందుబాటులో ఉంటా..**

**మంత్రి పొన్నం ప్రభాకర్.. భారీ వర్షాలపై ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష**




**హైదరాబాద్, మహా:** భారీ వర్షాల కారణంగా హైదరాబాద్ మహానగరంలో ఏర్పడిన సమస్యలపై ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరం మంత్రి పొన్నం విలేకర్లతో మాట్లాడుతూ.. ఓఆర్ఆర్ లోపల వర్షాల కారణంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వరదలు, ఇబ్బందులు అనేవి ఇవాళ ఒక్కరోజే ఏర్పడిన సమస్య కాదని ఆయన పేర్కొన్నారు. 1931 జనాభాకు అనుగుణంగా పెట్టిన వ్యవస్థ నేటికీ పని చేస్తోందన్నారు. హైదరాబాద్‌లో తాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నామని చెప్పారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, హైడ్రా, వాటర్ బోర్డ్, ట్రాఫిక్ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు.

**వాటర్ లాగింగ్ పాయింట్స్‌పై ప్రత్యేక చర్యలు..**

141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో 84 పూర్తయ్యాయన్నారు మంత్రి పొన్నం. మిగిలిన పాయింట్స్ పై చర్యలు సైతం తీసుకుంటామని చెప్పారు. అయితే ప్రభుత్వం ఎంత చేస్తున్నా.. ప్రజల వైపు నుంచి సహకారం సైతం కావాలన్నారు. ఇక నగరంలోని అన్ని ప్రాంతాల్లో వాటర్ లాగింగ్ పాయింట్స్ పై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇక, నగరంలో కబ్జా, ఆక్రమణలపై స్పెషల్ ఫోకస్ పెట్టామని తెలిపారు. హైడ్రాకు అధికారం ఇచ్చి.. అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రకృతి వల్ల జరుగుతుంది కాబట్టి అందరం కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ప్రజల కోసం అప్రమత్తంగా పని చేయాలని అధికారులకు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. వర్షం నీళ్లు వృథా కాకుండా.. వాటిని పరిరక్షించాలన్నారు. వర్షపు నీటి సంరక్షణపై దృష్టి సారించాలని నగరంలోని అపార్ట్‌మెంట్ వాసులకు ఆయన సూచించారు. దీని వల్ల గ్రౌండ్ వాటర్ పెరిగి ఎండాకాలంలో ఆ నీరు తిరిగి మనకు ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం వివరించారు.

# దివంగత నేత శివశంకర్ సేవలు మరువలేనివి

## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్




**హైదరాబాద్, మహా:** తెలంగాణకు, దేశానికి కేంద్ర మాజీ మంత్రి పుంజల శివశంకర్ విశిష్టమైన సేవలు అందించారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. దివంగత నేత పుంజల శివశంకర్ 96వ జన్మ దినోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు కేశవ రావు, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. శివశంకర్ రాజకీయ జీవితం పూర్తిగా ప్రజాసేవకు అంకితం అయిందని పేర్కొన్నారు. నిష్కళంక, నిబద్ధత, కష్టపడి పనిచేసే తీరు ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయని తెలిపారు. ప్రజల హక్కుల కోసం, అభివృద్ధి కోసం చేసిన కృషి చిరస్థాయిగా గుర్తుండిపోతుందన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి మోదీ సర్కార్ పెద్ద పీట

## బస్తీ దవాఖానాల్లో వెల్ నెస్ ప్రవేశపెట్టాం.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




**హైదరాబాద్, మహా:** ప్రజల ఆరోగ్యానికి మోదీ సర్కార్ పెద్ద పీట వేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రజల జీవన విధానంలో వచ్చిన మార్పుల కారణంగా మనకు తెలియకుండానే అనారోగ్యం పాలవుతున్నామని, ప్రతి వంద మందిలో 95 మంది డాక్టర్ల దగ్గరికి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన తెలంగాణ మార్కెటింగ్, డిస్ట్రిబ్యూషన్ వేర్ హౌజ్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి ఉప్పల్ పారిశ్రామిక వాడలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవి విరమణ చేసిన వారు పెన్షన్ మొత్తం వైద్య ఖర్చుల కోసమే వెచ్చించాల్సి వస్తోంది. పేద,మధ్య తరగతి ప్రజలు కూడా అనారోగ్యం పాలైతే జీవితం మొత్తం సంపాదించిన సంపాదన వైద్యం కోసమే ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు. అందు కోసం మోడీ పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యం విషయంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రతి వ్యక్తికి ఏటా రూ.5 లక్షల ఉచిత బీమా అందించే ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకొచ్చి, విజయవంతంగా ఏ ఆస్పత్రిలోనైనా చికిత్స పొందే వెసులుబాటు కల్పించారు. 70 సంవత్సరాలు దాటిన సీనియర్ సిటీజన్లకు ఉచితంగా ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఉచిత చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో బస్తీ దవాఖానాల్లో వెల్ నెస్ సెంటర్లను ప్రవేశపెట్టాం. ఈ వ్యవస్థ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే నడిపిస్తోంది. అలాగే ఔషధాలను చాలా తక్కువ ధరకే అందించి, ప్రజల జేబులకు చిల్లులు పడకుండా ఉండేందుకు కేంద్రం జన ఔషధి కేంద్రాలను ప్రవేశపెట్టిందన్నారు. సాధారణ మెడికల్ దుకాణాల్లో మందుల ధరలతో పోలిస్తే 50 నుంచి 90 శాతం వరకు తక్కువ ధరకే మందులను అందిస్తున్నామన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంతో పాటు పేదలకు తక్కువ ధరలకే మందులను అందించేందుకు పెద్ద ఎత్తున జన ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు భారీ మొత్తంలో సబ్సిడీ ఇస్తున్నట్లు చెప్పారు. జన ఔషధి కేంద్రాలకు సంబంధించి డిపోను తెలంగాణలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# ప్రజా పాలన కాదు.. ప్రజా భక్షక పాలన

## రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా ఫెయిల్

**అధికారులు కూడా రాజకీయ ప్రకటనలు చేయడం దారుణం**

**ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్ రెడ్డి ఫైర్**




**హైదరాబాద్, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు దాటినా ఇందిరమ్మ ఇండ్లపై ఎలాంటి పురోగతి లేదని బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాటలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఎన్నో వాగ్దానాలు చేసిందని, ఇందిరమ్మ ఇండ్లపై కూడా వాగ్దానం చేసినా ఆచరణలో అమలు కావడం లేదన్నారు. ఆదివారం తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ కట్టిన ఇండ్లే ఇప్పుడు ఇస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కూడా కేసీఆర్ హయంలో కట్టినవే ఇస్తున్నామని చెప్పారని గుర్తు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఉపన్యాసాలే ఇస్తున్నారని, పనులు చేయడం లేదని అన్నారు. హైదరాబాద్ లో ఇందిరమ్మ ఇండ్లకు స్థలాలు ఇప్పటికీ ఎంపిక చేయలేదని.. ఇండ్లు ఎప్పుడు కడతారని ప్రశ్నించారు?. కేసీఆర్ హయంలో 2 లక్షలకు పైగా డబుల్ బెడ్ రూమ్ లు కట్టించారని తెలిపారు.

**హైడ్రా కూల్చివేతలకు తప్ప..**

రేషన్ కార్డుల విషయంలో కాంగ్రెస్ అబద్ధాలు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఎన్నికల కోసమే రేషన్ కార్డుల పంపిణీ హడావిడి చేస్తున్నారని వ్యాఖ్యానించారు. అధికారులు కూడా రాజకీయ ప్రకటనలు చేయడం దారుణమన్నారు. కేసీఆర్ హయంలో ఆరు లక్షల 47 వేల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ కు ప్రజలు కర్రు కాల్చి పెట్టడానికి సిద్ధమయ్యారని విమర్శించారు. హైదరాబాద్ లో వర్షాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా విఫలం అయ్యారని, సీఎం సమీక్షలు చేసినా ఫలితాలు రావడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి అంతటి అసమర్థ సీఎం మరొకరు లేరని ఎద్దేవా చేశారు. హైడ్రా కూల్చివేతలకు తప్ప దేనికి పనికి రావడం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి.. సీఎం, విద్యా శాఖ మంత్రిగా ,మున్సిపల్ మంత్రిగా ,హోం మంత్రిగా ఫెయిల్ అయ్యారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్ కు చేత కాకపోతే దిగిపోవాలని కామెంట్స్ చేశారు. రేవంత్ ప్రజా పాలన కాదు..ప్రజా భక్షక పాలన అని విమర్శించారు.సీఎం మాటలు మాని ఇప్పటికైనా చేతుల మీద దృష్టి పెట్టాలన్నారు.

# కేసీఆర్‌ను అరెస్ట్ చేయడం కాంగ్రెస్‌తో అవ్వట్లేదు!

- సీబీఐకి అప్పగిస్తే అరెస్ట్ చేస్తామని బండి సంజయ్ పోటీ
- దమ్ముంటే కుటుంబంతో బండి గుళ్లో ప్రమాణం చేయాలి
- మాజీలను చేర్చుకుంటే బలపడతామని బీజేపీ పార్టీ భ్రమ
- మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు





**సూర్యాపేట, మహా:** కేసీఆర్‌ని అరెస్ట్ చేయడం కాంగ్రెస్ వల్ల కావడం లేదని, సీబీఐకి అప్పగిస్తే తాము అరెస్ట్ చేస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పోటీ పడుతున్నారని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. గల్లీ నాయకులకు ఢిల్లీ ప్రమోషన్లు వస్తే.. ఇలాంటి పనులే చేస్తారని ఎద్దేవా చేశారు. వారికి ప్రమోషన్లు రావడం వల్లే రాష్ట్ర ప్రజలకు కష్టాలొచ్చాయని చెప్పుకొచ్చారు. బీజేపీ సహకారంతో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీని దెబ్బ తీయాలని కుట్ర చేస్తుందని జగదీష్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన సూర్యాపేటలో మీడియాతో మాట్లాడారు. మళ్లీ తెలంగాణలో కేసీఆర్ అధికారంలోకి వస్తారని తెలిసే కుయుక్తులు పన్నుతున్నారన్నారు. స్ట్రీట్ ఫెలోస్ స్టేట్ లీడర్లు, గల్లీ నాయకులకు ప్రమోషన్లు రావడంతో తెలంగాణ ప్రజలకు కష్టాలొచ్చాయి. శనిగ్రహాలను వదిలించుకుని ఎప్పుడు తెలంగాణను కేసీఆర్‌కి అప్పగించాలా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. బాధ్యతలు మరచి దిగజారి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. మాజీలను చేర్చుకుంటే బలపడతామని బీజేపీ భ్రమ పడుతుంది. దేశంలో మోదీ పని అయిపోయింది. ఇతరుల ఆక్సిజన్ మీద నడిచే పార్టీ బీజేపీ అని ఎద్దేవా చేశారు. దేవుళ్ల మీద విశ్వాసం లేని వాళ్లే దేవుడి పేరు చెప్పి రాజకీయాలు చేస్తారు. చెత్త మాటలు మాట్లాడకుండా దమ్ముంటే కుటుంబంతో బండి గుళ్లో ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు.

# రక్తం, నీళ్ళు కలిసి ప్రవహించవన్నారు

**పాక్‌తో భారత్ మ్యాచ్ ఆడటమేంటి?.. బీసీసీఐ ఎలా అనుమతించింది**

**ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు**



**ఢిల్లీ, మహా :** ఆసియా కప్‌లో భాగంగా భారత్, పాకిస్తాన్ మధ్య జరగబోయే క్రికెట్ మ్యాచ్‌పై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. రక్తం, నీళ్లు కలిసి ప్రవహించలేవు.. పాకిస్తాన్‌తో భారత్ క్రికెట్ ఎలా ఆడుతుందంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మ్యాచ్‌కు బీసీసీఐ ఎలా అనుమతి ఇచ్చిందని నిలదీశారు. ఢిల్లీలో జాతీయ మీడియాతో మాట్లాడిన ఒవైసీ 'నీళ్ళు, రక్తం కలిసి ప్రవహించలేవని.. చర్చలు, ఉగ్రవాదం కలిసి సాగలేవని ప్రధానమంత్రి మోదీ స్వయంగా చాలా సార్లు చెప్పారు. ఇలా మాట్లాడి.. మళ్లీ ఇప్పుడు పాకిస్తాన్‌తో ఎలా క్రికెట్ ఆడుతారు. దుబాయ్‌లో పాకిస్తాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడుతున్నామని తెలిసి నేను ఆశ్చర్యపోయాను. నేను ఈ మ్యాచ్‌ను చూడను. పాక్‌తో భారత్.. వాణిజ్య సంబంధాలను తెంచుకున్నారు, గగనతలాన్ని మూసివేశారు. కానీ, మీరు క్రికెట్ ఆడటానికి సిద్ధంగా ఉన్నారా? అని ప్రశ్నించారు. పాక్‌తో ఆడటానికి కేంద్రం ఎలా అనుమతి ఇస్తుంది. భారతదేశంలో క్రికెట్ అనేది ఒక వ్యామోహం. క్రికెట్ ప్రతీ దాన్ని స్తంభింపజేస్తుందని అన్నారు.


ఇదే సమయంలో పహల్గాం ఉగ్రవాద దాడిలో ప్రజలు వారి కుటుంబ సభ్యుల ముందే చనిపోయారు. ఈ దాడి నన్ను తీవ్రంగా బాధించింది. ఈ ఘటన చాలా దారుణం. భార్యాపిల్లల ముందే తమ వారిని ఎవరైనా హత్య చేయడం బాధాకరం. ఇంత దారుణం జరిగినప్పుడు పాకిస్తాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడటంలో అర్థం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో బీసీసీఐ, కేంద్ర ప్రభుత్వం మ్యాచ్‌కు అనుమతి ఇస్తుంది?. పాక్, భారత్ మ్యాచ్ బాయ్‌కాట్ చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, హిందూ ఉగ్రవాదం అనేదే లేదని హోంమంత్రి అమిత్ షా చేసిన ప్రకటనకు ప్రతిస్పందిస్తూ.. మహాత్మా గాంధీని ఎవరు చంపారు? ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలను ఎవరు చంపారు?. మహాత్మా గాంధీని ఎవరు చంపారో అమిత్ షా మర్చిపోయి ఉండవచ్చంటూ వ్యాఖ్యలు చేశారు. పహల్గాంలో భద్రతా లోపానికి జవాబుదారీతనం వహించాలన్నారు. భారీ సైనిక ఉనికి ఉన్నప్పటికీ ఉగ్రవాదులు ఎలా ప్రవేశించారు?. పౌరులను ఎలా హత్య చేయగలిగారు?. ఆర్టికల్ 370 రద్దు చేసినప్పటికీ ఉగ్రవాద నిరోధక చర్యలు విఫలమయ్యాయి' అని విమర్శించారు.

# జొమాటోలో పంచకట్టు దోస 101 రెట్లు వృద్ధి నమోదు

zomato

**మహా, హైదరాబాద్:** కారం చట్నీలు, అసలైన రాయలసీమ దోసెలతో గుర్తింపు దక్కించుకున్న పంచకట్టు దోసె 2019లో ఒక ఫుడ్ ట్రక్కుతో ప్రారంభమై, ఇప్పుడు హైదరాబాద్ వ్యాప్తంగా ఐదు అవుట్‌లెట్‌లకు విస్తరించగా, త్వరలో మరో రెండు ప్రారంభం కానున్నాయి. జొమాటోలో చేరినప్పటి నుంచి, దాని వార్షిక ఆర్డర్‌లు 2020లో దాదాపు 1,500 నుంచి 2024 నాటికి 1.5 లక్షలకు పైగా వృద్ధి చెందాయి. ఇవన్నీ తన వీధి సైడ్ ఆకర్షణను చెక్కుచెదరకుండా ఉంచాయి. పంచకట్టు దోస వ్యవస్థాపకుడు నాగభరణ చిలమకూరి తమ ప్రయాణం గురించి మాట్లాడుతూ, "పంచకట్టులో, ప్రతి భోజనం సరళంగా, మనోహరంగా, రాయలసీమ సంప్రదాయానికి అనుగుణంగా ఉండేలా చూసుకునేందుకు మేము కృషి చేస్తాము. జొమాటోలో ఆన్‌బోర్డింగ్ ద్వారా మా వంటకాలపై ఉన్న ఈ ప్రేమను పెద్ద సంఖ్యలో వినియోగదారులతో పంచుకునేందుకు మాకు సహాయపడింది. దీనితో మేము వేగంగా అభివృద్ధి చెందుతూ, శాఖలను విస్తరించుకోగలిగాము'' అని వివరించారు.

# విశాఖపట్నంలో మెగా ప్రాంతీయ పెట్టుబడిదారుల సెమినార్



**మహా, హైదరాబాద్:** సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా మార్కెట్ మౌలిక సదుపాయాల సంస్థల సహకారంతో కలిసి, టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో పెట్టుబడిదారుల విద్య మరియు అవగాహనను విస్తరించేందుకు 'మెగా ప్రాంతీయ పెట్టుబడిదారుల సెమినార్ల'ను ఆవిష్కరించింది. మెగా ఆర్ఐఎస్ఏకు ముఖ్య అతిథిగా మిస్టర్ జి. రామ్ మోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సెబీ హాజరయ్యారు. "మెగా ఆర్ఐఎస్ఏ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రసంగించిన జి. రామ్ మోహన్ రావు, ఆర్థిక అక్షరాస్యత మరియు పెట్టుబడిదారుల రక్షణపై సెబీ యొక్క అచంచలమైన కట్టుబాటును హైలైట్ చేశారు. వేగంగా మారుతున్న మార్కెట్ పరిస్థితులలో, సమాచారం మీద ఆధారపడిన పెట్టుబడి నిర్ణయాల ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. మోసపూరిత పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సెక్యూరిటీల వ్యాపారానికి సంబంధించి ఎప్పుడూ సెబీ రిజిస్టర్డ్ మధ్యవర్తులను మాత్రమే వినియోగించాలని ఆయన ప్రేక్షకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా M.N. హరేంద్ర ప్రసాద్, ఐఏఎస్, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ పాల్గొన్నారు."

# 6 ఏళ్ల ప్రయాణాన్ని ఘనంగా జరుపుకుంటున్న ఏంజీ మోటార్




**మహా, హైదరాబాద్**

జెఎస్ డబ్ల్యూ ఏంజీ మోటార్ భారతదేశంలో తన ఆరవ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, కంపెనీ పరిమిత కాలానికి ప్రత్యేక వార్షికోత్సవ ధరలు, హెక్టర్ మరియు ఆస్టర్ మోడళ్లపై 100% ఆన్‌రోడ్ ఫండింగ్ మరియు ఈఎంఐ హాలిడే ఎంపికలను ప్రకటించింది. భారతదేశపు మొట్టమొదటి ఇంటర్నెట్ ఎస్ యూవి అయిన ఏంజీ హెక్టర్ పెట్రోల్ మరియు డీజిల్ వేరియంట్లు ఇప్పుడు ప్రత్యేక ధరలతో అందుబాటులో ఉన్నాయి. జెఎస్ డబ్ల్యూ ఏంజీ మోటార్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ మిస్టర్. వినయ్ రైనా మాట్లాడుతూ "ఈ మైలురాయి వార్షికోత్సవం మా ప్రయాణాన్ని ప్రతిబింబించడానికి, విజయాలను సంబరంగా జరుపుకోవడానికి మరియు ముఖ్యంగా ఏంజీ హెక్టర్ మరియు ఏంజీ ఆస్టర్ మోడళ్లను తమ జీవితాల్లో ఒక భాగంగా మార్చుకున్న మా విలువైన వినియోగదారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపడానికి ఒక గొప్ప సందర్భం. వినూత్నమైన అమ్మకాల ఆఫర్లు మరియు విశిష్టమైన అమ్మకాల అనంతర సేవలతో కస్టమర్ అనుభవాలను పునర్నిర్వచించడంలో ఏంజీ ఎప్పుడూ ముందుంటుంది అన్నారు.

# సృష్టి ఫెర్టిలిటీ కేసులో ఈడీ ఎంట్రీ

## డాక్టర్ నమ్రతపై మనీలాండరింగ్ ఆరోపణలు.. వివరాలు ఇవ్వాలని పోలీసులకు ఈడీ లేఖ



**హైదరాబాద్, మహా :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు రావడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఈ కేసు వివరాలను సమర్పించాల్సిందిగా ఈడీ అధికారులు హైదరాబాద్ పోలీసులకు లేఖ రాశారు. చైల్డ్ ట్రాఫికింగ్ ద్వారా డాక్టర్ నమ్రత కోట్లు సంపాదించారని ఈడీ అనుమానిస్తోంది. ఆమె కార్యకలాపాలు ఎనిమిది రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసులో ఇప్పటికే 30 మందిని అరెస్టు చేసి విచారించగా.. పలు కీలక విషయాలు బయటపడ్డాయి. నిరుపేద కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని వారి పిల్లలను కొనుగోలు చేస్తున్న ముగ్గురు దళారులను విశాఖపట్నంలోని కేజీహెచ్‌లో హైదరాబాద్ పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. ఈ దళారులకు డాక్టర్ నమ్రతకు మధ్య సంబంధాలు ఉన్నాయని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ దళారుల ద్వారానే ఆమె చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ కేసులో పోలీసులు లోతుగా దర్యాప్తు చేయగా సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో గర్భం రాని మహిళలకు పిల్లలను అమ్మి సరోగసి, ఐవీఎఫ్ ద్వారా వారికి జన్మనిచ్చినట్లుగా నకిలీ ధ్రువపత్రాలు సృష్టించినట్లు బయటపడింది. ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత భర్త సురేశ్, ఆమె సోదరి కీర్తి, పలువురు ఉద్యోగులు ఈ దందాలో భాగమయ్యారు. పిల్లల కొనుగోలుకు రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఖర్చు చేసి వారిని సంతానం లేని వారికి రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షలకు విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ డబ్బును వివిధ మార్గాల ద్వారా మనీలాండరింగ్ చేశారన్న ఆరోపణలు రావడంతో ఇప్పుడు ఈడీ దృష్టి పెట్టింది. మొత్తంగా హవాల రూపంలో పిల్లల్ని విక్రయించి రూ. 40 కోట్ల వరకు సంపాదించినట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం 86 మంది పిల్లల్ని చైల్డ్ ట్రాఫికింగ్ చేసినట్లు తేలింది. ప్రస్తుతం ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. ఈడీ ఎంట్రీతో కేసు మరింత కీలక మలుపు తీసుకుంది. డాక్టర్ నమ్రత ఆర్థిక లావాదేవీలు, ఆమెకు సంబంధించిన ఆస్తుల వివరాలపై ఈడీ దృష్టి సారించింది.

# స్త్రీవాద కవిత్వం రెండో ప్రాణం



మళయాళి రచయిత్రి విజయలక్ష్మి

ఆత్మీయం

మనం బతుకుతున్న సమాజంలో స్వేచ్ఛ బలమైన ఆయుధం.అది సామాజిక ఆర్థిక లింగ అసమానతలపై నిలదీసే మనరు. జెండర్ ఇక్వాలిటీ, లింగ అసమానతల పురుషాధిక్యాలమీద యుద్ధ ప్రకటనే స్త్రీవాద కవిత్వం. ఆ ఒరవడిలో పుట్టిన ప్రవాహమే విజయలక్ష్మి ఆలోచన, సృజన.

ప్రపంచ వ్యాప్తంగా హక్కులు, అణచివేతలు గృహ హింసలు వంటి వికృత పోకడలు పెచ్చుమీరడం అంతే బలంగా స్త్రీవాద సాహిత్యం ఎదిరించడం నేటి సాహిత్య చరిత్ర. 'అందరికీ స్త్రీవాదం'అనడంలో స్త్రీవాదమంటే ఎప్పటికీ పురుష ద్వేషం కాదు,కారాదు. ఆరోగ్యకర సంప్రదాయాలను ఆదరిస్తూనే స్త్రీలపట్ల వెల్లువెత్తే విశృంఖల అణచివేత, అసమానత రాగాలను తుంచేయడమే స్త్రీవాదంలోని ప్రగతిశీలత.

భారతీయ సాహిత్యంలో అన్ని భాషల్లోనూ అభ్యుదయ విప్లవ కవిత్వం ఎంత వస్తున్నా స్త్రీవాద సృజన ఎందుకు మనల్ని ప్రశ్నిస్తుంది. అంటే సమాజం సమానత్వ దశను ఇంకా చేరుకోలేదు అనుకోవాలి.లింగ అసమానత పెద్ద సమస్యగా ఎదిగింది.చికిత్సకూడా అంతే బలంగా ఉండాలి. లోతుగా చర్చ, సాగాలి కూడా. ఆ తొవ్వలో విజయలక్ష్మి తన సృజనలతో సమాజాన్ని తట్టి లేపుతుంది.అసమానతలను ప్రశ్నించడమే కాదు సమస్యల నివృత్తికీ గొప్ప కృషి చేస్తున్నది.

విజయలక్ష్మి రాసిన అనేక కవితలు లింగ సమానత్వాన్ని స్థాపించడానికి ప్రయత్నిస్తాయి. 'విజయలక్ష్మి లో స్త్రీవాద భావనను మలయాళ కవి బాలమణి అమ్మ యొక్క స్త్రీవాదానికి కొనసాగింపు' అంటారు సాహిత్య విమర్శకుడు ఎం. లీలావతి.

ఆగస్టు 2, 1960న ఎర్నాకుళం జిల్లా ములంతురుతి గ్రామంలో జన్మించిన విజయలక్ష్మి విద్యా ప్రస్థానం చోట్టానిక్కర గవర్నమెంట్ హైస్కూల్,ఎర్నాకుళం లోని మదర్ థెరీస్సా కాలేజీ,మహారాజ కాలేజీలలోనే సాగింది. పి.జి మలయాళ సాహిత్యంలో చేశారు. ప్రముఖ మలయాళ కవి బాలచంద్రన్ చుల్లిక్కాడ్ ను ఆమె వివాహమాడారు.

మలయాళంలో ఆమె సాహిత్య సేవ గొప్పది.అనేక కవితల్ని ప్రచురించిన ఆమె కేరళ సాహిత్య కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు,జనరల్ కౌన్సిల్ సభ్యులు కూడా. ఆమె నిర్వహించిన ఇతర పదవులలో అకాడమీ సలహా సంఘం సభ్యులు,పబ్లికేషన్ కమిటీ కన్వీనర్ వంటివి ఉన్నాయి. ఆమె కేరళ సాహిత్య పరిషత్ ఉపాధ్యక్షురాలుగా కూడా పనిచేసి లిటరరీ పాలన, పబ్లికేషన్ రంగాల్లో సేవలందించారు.1977 నుండి కవిత్వం రాస్తున్న విజయలక్ష్మి కవిత 1977లో తొలుత కాలకాముడి వీక్లీ పేపర్ లో వచ్చింది. గ్రాడ్యుయేషన్ చేస్తున్నప్పుడు కేరళ యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్ లో ఆమె కవిత్వం కథారచనల్లో బహుమతులు అందుకున్నారు.

విజయలక్ష్మి రచనలలో బహు గ్రంథాలున్నాయి. 1992లో మృగశిక్షకన్,తచంతే మకాల్, 1999లో మజతాన్ మట్టెతో ముఖమ్,2002లో అంత్యా ప్రలోభం ఉన్నవి.అలాగే హిమ సమాధి, ఒట్టి మల్తారి, అంధ కన్యక, సీతాదర్శనం మరెన్నో రచనలు కూడా ఉన్నాయి.

విజయలక్ష్మి ఎన్నో అవార్డ్స్, బహుమతులు పొందారు. ముఖ్యంగా 1992లో లలితాంబికా సాహిత్య అవార్డ్, 1994లో కేరళ సాహిత్య అకాడమీ అవార్డ్ పొందారు. 2011లో కృష్ణగీతి అవార్డ్, 2013లో ఓ.వి.విజయన్ సాహిత్య అవార్డ్ వచ్చింది. ఇంకా ఉల్లూర్ అవార్డ్,వైలోపిల్లి అవార్డ్, అంకనం సాహిత్య అవార్డ్స్ ఇంకా ఎన్నో బహుమతులు విజయలక్ష్మి అందుకున్నారు.

**- డా.టి.రాధాకృష్ణమాచార్యులు**
9849305871



## బతుకు

నిన్న మొన్నటిదాకా ..
ఈ నేలా .. ఈ నేలమీదున్న పచ్చని
మొక్కలూ ..
ఆ నింగీ .. నింగినుదుట చెమరుస్తున్న
చుక్కలూ ..
మధ్యనున్న పసిడివెలుగుల ప్రపంచమూ ..
అంతా మాదే అనుకున్నాం !

యింతలో .. ఒకడొచ్చేడు
ఈతకాయిచ్చి తాటికాయ కాజేసేడు
యిదేమనడిగితే వ్యాపారమన్నాడు
యింకొకడొచ్చేడు
రావడంతోనే రాజదండంతో
నా చుట్టూ గీతగీసీ దాటొద్దన్నాడు
యిదేమనడిగితే చట్టమన్నాడు
మరొకడొచ్చేడు
మతగ్రంథం చేతిలో పెట్టీ
కాళ్లకింద నేల కొట్టేసాడు
యిదేమనడిగితే కర్మఫలమన్నాడు !

అంతా కలసీ చరిత్రమీద చీకటిపూసీ
నా త్యాగాల్ని మట్టిలో కలిపేసేరు
ద్రోహులే దేశభక్తులుగా ప్రకటితమయ్యేరు !

యివాల ..
నిలబడేందుకు నేలా లేదు
నెత్తిమీద నీలిసముద్రం నింగీలేదు
ఛీ .. దీనెమ్మ
నూతిలో పడ్డ ఎర్రిబేపిలాగైపోయిందీ బతుకు !!

**- సిరికి స్వామినాయుడు,**
94940 10330

## రచనలకు ఆహ్వానం

సాహిత్య పేజీ కోసం కవులు, రచయితల నుండి
కథలు, కవిత్వం, సాహిత్య వ్యాసాలు,
పుస్తక సమీక్షలు మొదలైనవి..
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp 9247580946

## పుస్తక సమీక్షల కోసం...

తమ కొత్త పుస్తకాలను రెండు ప్రతులను ఈ
దిగువ చిరునామాకు పంపించగలరు.
43/A, MLA Colony, Road No. 12,
Banjara Hills, Hyderabad. Telangana- 500034.

# సాహిత్య రంగంలో అవినీతి, ఆశ్రిత పక్షపాతం

**ప్రముఖ కవి, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సి .నారాయణ రెడ్డి 94వ జయంతి సందర్భంగా 'తెలంగాణా సారసత్వ పరిషత్' వారు ప్రకటించిన 'సి.నా.రె పురస్కారం' స్వీకరించడానికి, తన "sahil will come. and other stories" ఇంగ్లీష్ కథల సంపుటి ఆవిష్కరణ కోసం వచ్చిన అఫ్సర్. రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అవసరం లేని ప్రముఖ కవి, రచయిత, విమర్శకుడు అఫ్సర్‌తో హనీఫ్ జరిపిన ముఖా ముఖి-**



**1. అఫ్సర్ గారు మీరు కవిత్వమే స్వరం గా ఎదిగి వచ్చినవారు. కవిత్వం లో వచ్చిన భిన్న పాయలలో అనేకం. ఒకటి ఇది అని చెప్పలేం, తెలుగునాట వచ్చిన అనేక కవిత్వ రూపాలలో మీరు కనిపిస్తారు, కనిపించటమే కాదు ప్రతి దాంట్లో విస్తృతంగానే రాశారు. మీ ఐడెంటిటీ ఎందులో ఇముడుతుంది? మీరు ఇష్ట పడుతున్న రూపం?**

ఐడెంటిటీ అనే భావనలోనే నా "ఐ" నిలబడుతుంది ఎప్పుడైనా! ఇది అస్తిత్వ ఉద్యమాల కంటే ముందే బలపడిన ఆలోచన. 1980 ల నుంచీ మీకు నా రచనలు తెలుసు. అవన్నీ అటు వైపు ప్రయాణం సాగించేవే. అలాగే, ఈ "ఐ" ఏకవచనం కాదు. భావకవిత్వంలోనో, ఆ తరవాతి ఇంకే ధోరణిలోనో ఇది ఇమడదు. ఇది కచ్చితంగా ఎమర్జెన్సీ తరవాత మొలకెత్తిన భావన. ఇది నా కవిత్వంలోనే కాకుండా ఇతర రచనల్ని కూడా ప్రభావితం చేసిందని అనుకుంటాను. నా రచనల్ని అందుకున్న పాఠకులు, విమర్శకులు కూడా అదే గుర్తించారని అనిపిస్తుంది.

**2. పై ప్రశ్నకు కొనసాగింపు స్త్రీ వాదం, దళిత వాదం, దళిత వాదానికి పాయగా వచ్చిన ముస్లింవాదం పట్ల మీ అభిప్రాయం? ఇప్పుడు ఏ దశలో ఉన్నాయంటారు? తెలుగు కవులకు పేరు ముందు తగిలించుకోవడానికి ఫ్యాషన్ గా మారిన "సూఫీ"తత్వ కవిత్వం గురించి చెప్పండి .**


ఏ ఉద్యమమైనా, వాదమైనా అది తొలిదశలో వున్నంత గాఢంగా, పదునుగా వుండదు. దళిత, స్త్రీవాదాలకు, ముస్లిం వాదాలకూ ఇది వర్తిస్తుంది. అయితే, దళిత ముస్లిం వాదాలు ఇంకా ఇతర ఉనికి పోరాటాల వైపు కూడా మళ్ళాయి. దళిత స్త్రీవాదమూ, ముస్లిం స్త్రీ వాదమూ, అలాగే, దూదేకుల ధోరణి దీనికి బలమైన విస్తరణ. ముస్లిం వాదంలోనే సూఫీ ధోరణి ఒక పాయగా వచ్చింది. అది అరబిక్, ఫారసీ మూలాల నుంచి కాకుండా, మన పల్లెలలో వున్న సూఫీ క్షేత్రాల నుంచి రావడం దానికి కొత్త శక్తినిచ్చింది. సూఫీ అని పేరు చివర తగిలించుకోవడం ఒక ఫాషన్ గా మారినప్పటికీ, అదొక ప్రకటనగా మనం భావించాలి. మాదిగ అని పేరు చివర పెట్టుకున్నట్టే అనుకోవాలి. అందులో నిబద్ధత అంటారా, అది వేరే చర్చ. కానీ, ముస్లిం వాదం బలపడాల్సిన అవసరం వుంది. అది కవిత్వంలో సాధ్యపడదు. వచన ప్రక్రియల్లోకి వెళ్ళాలి. మరిన్ని కథలూ, నవలలూ రావాలి. అప్పుడే ముస్లిం వాదం తీవ్రత తెలుస్తుంది. ముస్లిం వాద సాహిత్య విమర్శ కూడా ఒక ప్రత్యేక రంగంగా నిలబడాలి. ఆ అవసరం ఇప్పటికీ వుంది.

**3. ఈ మూడు వాదాల ఉనికి, భౌతికంగా ఏ రాజకీయ రూపం లేకుండా సఫలీకృతం అవుతాయంటారా?**

మంచి ప్రశ్న. రాజకీయ రూపం అన్నివేళలా సాధ్యం కాదు. కానీ, ఈ వాదాలన్నీటి వెనక కావల్సినంత రాజకీయ చరిత్ర కూడా వుంది. కనీసం ఇతర దేశాల్లో ముస్లిం వాదం వెనక చాలా రాజకీయ పోరాట చరిత్ర వుంది. అది మనం సరిగా అర్థం చేసుకోవాలి. దళిత, స్త్రీవాదాలు రాజకీయ కోణం లో కూడా గట్టిగానే పనిచేశాయి. ముస్లిం వాదానికి నాయకత్వ సమస్య వుంది. కాబట్టి, ఆ పరిధిలో నిర్దిష్ట రాజకీయాలు లేవు. అలాగే, ముస్లిం సమూహాల్లో సంప్రదాయికత స్వభావం వేరు. ఆ సమూహాలు ఇంకా ఓపెన్ కావాల్సి వుంది. ఆ దిశగా ముస్లిం రచయితలు సామాజికంగా కొంత బాధ్యత తీసుకోవాలి. అప్పుడే వాళ్ళల్లో రాజకీయ, సాంస్కృతిక మార్పు సాధ్యం. సాహిత్యంలో కూడా ఈ వెలితి కనిపిస్తుంది. ఇతర దేశాల్లోని సూఫీ ధోరణుల విప్లవాత్మకతని అర్థం చేసుకుంటే మనం చాలా నేర్చుకుంటాం. ప్రస్తుతం నా దృష్టి అలాంటి సూఫీ విప్లవాత్మకత మీదనే వుంది.

**4. రాజకీయ పార్టీలు (ప్రభుత్వాల నుండి) కవులు ఆశించేది శాలువాలు, అవార్డులు, ఒక మేరకు కొన్ని పదవులు (కమిటీల్లో పేర్లు) పొందితే చాలంటారా?**

ఈ ప్రశ్నకి సుదీర్ఘ సమాధానం ఇవ్వాలి. సాహిత్యం శాశ్వత ప్రతిపక్షం అనే విషయాన్ని ఇప్పటి రచయితలూ, కవులూ మరచిపోతున్నట్టు నటిస్తున్నారు. వాళ్ళకి అవార్డులు కావాలి, కోట్ల రూపాయల ఆస్తిపాస్తులు కావాలి. ప్రభుత్వ పదవులు కావాలి. వీటి కోసం మంత్రులకి పాదపూజలు చేస్తూ, మరో వైపు నీతి ప్రసంగాలు చేసే దగాకోరుతనం కూడా పెరిగింది. నిజానికి ఇలాంటి వాళ్ళే ఎక్కువ సాహిత్య సిద్ధాంత, నీతి ప్రసంగాలు చేస్తున్నారు. అదీ ఐరనీ. ఇది ఈ వ్యవస్థ అంటించిన వ్యాధి. దాన్ని తమకి అనుకూలంగా మార్చుకొని లాభపడుతున్న రచయితలున్నారు. అవార్డుల కమిటీల్లో ఎవరుంటారో ముందే తెలుసుకొని, వాళ్ళని మంచి చేసుకునే అవినీతి తత్వం పెరిగిపోయింది గత అయిదేళ్లలో వీటన్నీటి వల్ల సాహిత్య ప్రయోజనం మీద ప్రజల్లో అపనమ్మకం పెరిగిపోతోంది. విప్లవ కవిత్వం రాస్తూ, జైలు పాలవుతున్న కవులూ, అదే సమయంలో ప్రభుత్వాలకి దాసోహమై, సర్వసుఖాలూ అనుభవిస్తున్న సర్కారీ కవులూ - ఈ విభజన ఇప్పుడు ఇంతకుముందు కంటే స్పష్టంగా కనిపిస్తోంది. సాహిత్య రంగంలో అవినీతి, ఆశ్రిత పక్షపాతం నెలకొని వుంది.




**5. సాహిత్యం అంటే సమాజాన్ని శుభ్రపరిచే, రిపేరు చేసే పని ముట్టు దాన్ని సాహిత్య కారులే విస్మరిస్తున్నారు మీరేమంటారు?**

ఇప్పటికీ సాహిత్యం ఏం చేయాలో మనకి స్పష్టంగానే వుంది. నిజానికి సాహిత్యకారుల కంటే, పాఠక లోకం దీని మీద ఎక్కువ ఆశలు పెట్టుకుంది. రచయితలు సొంత ప్రయోజనాల వేటలో పడ్డ ఈ కాలంలో కూడా ప్రజలు ఇంకా సాహిత్యం సాధించే మార్పుల్ని నమ్ముతున్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకొని, పీడితుల తరపున నిలబడాల్సిన బాధ్యతకి రచయితలు పునరంకితం కావాలి. లేకపోతే, మనం చూస్తూ వుండగానే వీళ్ళు సృష్టించే సాహిత్యం చెదపురుగుల ఆహారంగానే మిగిలిపోతుంది.

**6. 1980 కి ముందు నుంచే మీరు కవిత్వం రాస్తున్నారు, 2025లో "యుద్ధం మధ్యలో నువ్వు" సంపుటి వెలువరించారు. ఇన్నేళ్ల కవిత్వ ప్రయాణ సారాన్ని ఎలా చెప్పవచ్చు?**

మీకు తెలుసు నేను ప్రతిఘటన రాజకీయాల వారసత్వం నుంచి వచ్చాను. విద్యార్థి దశలోనే ప్రజా రచయితల సమాఖ్యలో కీలకమైన బాధ్యతలు నిర్వర్తించాను. ఇప్పటికీ నేను ఆ ప్రతిఘటన రాజకీయాల కేంద్ర బిందువు నుంచే రాస్తున్నాను. "యుద్ధం మధ్యలో నువ్వు" ఆ శీర్షికని బట్టే మీరు ఊహించవచ్చు - నేను అదే దారిలో కొన సాగుతున్నానని. ఇటు భారతదేశంలోనూ, అటు అమెరికాలోనూ అధికార రాజకీయాల పక్షం చేరే అవకాశం వున్నప్పటికీ, వాటిని నేను స్పష్టంగా వ్యతిరేకించాను. రెండు చోట్లా ప్రతిఘటనే నా దారి.

**7. కథకుడిగా మీ ప్రయాణం గురించి చెప్పండి.**

తెలుగు సాహిత్యానికి సంబంధించి కథకుడిగానే నా ప్రయాణం మొదలైంది. ఒక దశలో కవిత్వం కన్నా కథలే నా గురించి బాగా చెప్తాయని అనుకున్నాను కూడా. 2019 లో "సాహిల్ వస్తాడు" కథల సంపుటి నాకు మంచి గుర్తింపు ఇచ్చింది. తొలి కథ "అడివి" నుంచి ఇటీవలి కథ "పూర్తి కాని వాక్యాలు" వరకూ ప్రతి కథా చర్చలకు కూడా దారి తీసింది. వీటిలో కూడా నా అస్తిత్వ రాజకీయాల చైతన్యమే ఎక్కువగా కనిపిస్తుంది.

**8. అమెరికాలో అధ్యాపకుడిగా దాదాపు పాతికేళ్ళ మైలు రాయిని చేరుకోబోతున్నారు కదా, అంటే, మీ జీవితంలో అతిముఖ్యమైన భాగాన్ని మీరు అమెరికాలో గడిపారు. దాని ప్రభావం మీ సాహిత్య వ్యక్తిత్వం పైన ఎలా పడింది?**

అవును, చూస్తూండగానే అమెరికాలో యూనివర్సిటీ జీవితం మొదలు పెట్టి, చాలా కాలమే అయినట్టుంది. ఈ పాతికేళ్లలో ప్రపంచంలో వచ్చిన మార్పుల్ని బట్టి చూస్తే ఇది కీలకమైన కాలమే. ముఖ్యంగా, తెలుగు నాట వుండగా అస్తిత్వ ఉద్యమాల వేడి చూసిన నాకు అమెరికాలో కూడా అలాంటి ఉద్యమాల నేపథ్యమే ప్రధానంగా నచ్చింది. నల్ల ప్రజల తిరుగుబాటు, లాటిన్ అమెరికాతో పాటు ఇటీవలి ముస్లిం మైనారిటీ ఉద్యమాల తీవ్రతని దగ్గరగా చూస్తున్నాను. యూనివర్సిటీ లో ఎప్పుడూ కొత్త తరానికి చేరువగా వుండే అధ్యాపకుడిగా ఈ ఉద్యమాల నుంచి ఇప్పటికీ చాలా నేర్చుకుంటున్నాను. నా కథల్లో, నా కవిత్వంలో మీకు ఇది కనిపిస్తూనే వుంటుంది. అన్నీటికీ మించి, ఈ కొత్త ఐడెంటిటీలను నా వ్యక్తిత్వంలో లీనం చేసుకోవడం నాకు తెలీకుండానే జరిగింది.

**9. స్థానికత గురించి మీరు తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ విస్తారంగా రాశారు. ఇప్పటి మీ మొత్తం వ్యక్తిత్వంలో "స్థానికత" ఎక్కడ ఒదుగుతుంది?**

నిజానికి నా అధ్యాపకత్వానికి కూడా స్థానికతే పునాది. నేను చెప్పే కోర్సులన్నీ స్థానిక దృక్కోణాలు కేంద్రంగా వుంటాయి. అయితే, స్థానికతని ప్రస్తుతమున్న పరిస్థితుల్లో గ్లోబల్ కి వ్యతిరేక దిశలో చూడడం కష్టం. గ్లోబల్ ప్లస్ స్థానికత రెండూ ఇప్పుడు మన జీవితాల్ని నిర్దేశిస్తున్నాయని మన తెలుగు ప్రాంతాల్లో ఏ మారుమూల పల్లెకి వెళ్ళినా మీకు అర్థమవుతుంది. ఈ రెండింటి కలయికలో ఇప్పటి అస్తిత్వం రూపు దిద్దుకుంటోంది. ఇప్పటి తరమూ, రేపు రాబోయే తరం కూడా ఈ రెండింటి మధ్యా సంచరించేదే. కాబట్టి, నేను మొదటి నుంచీ చెప్తున్న "స్థానికత" - ప్రపంచాన్ని అర్థం చేసుకునే స్థానికత. 1991 లో నేను రాసిన "ఆధునికత అత్యాధునికత" వ్యాసాల సంపుటి మరో సారి చూస్తే, అందులో నేను స్థానికత గురించి ఇలాంటి ఆలోచనలే చేశాను. అమెరికా వచ్చాక ఆ ఆలోచనలు ఇంకా బలపడ్డాయి.

**10. ఇటీవల మీ తెలుగు కథలను మీరు తెచ్చిన "ఇంగ్లీష్ " కథల సంపుటి గురించి చెప్పండి ?**

2019లో "సాహిల్ వస్తాడు" తెలుగులో వెలువడినప్పుడు మంచి స్పందన దక్కింది. అవే కథలు ఇప్పుడు "Sahil Will Come and Other Stories" పేరుతో Orient Blackswan ప్రచురణ సంస్థ ఇంగ్లీషులో ప్రచురించింది. ఏదో ఒక కారణంగా ముస్లింల పట్ల వివక్ష కొనసాగుతున్న ప్రస్తుత స్థితిలో ఈ అనువాదానికి సామాజిక ప్రాముఖ్యం కూడా వుందని నమ్ముతున్నా. తెలుగు ముస్లిం సాహిత్యం మరింతగా ఇంగ్లీషులోకి వెళ్లాల్సిన అవసరం వుంది. అలాంటి ఏ చిన్న ప్రయత్నాన్ని అయినా మనం హర్షించాలి, దానికి మద్దతివ్వాలి.

# విశ్వంలో ఒక చైతన్య శూన్యతపై కవిత్వ యాత్ర...!




శూన్యంలో సత్యాన్ని వెతికిన కవి. ఒక కవి శబ్దాలను రాస్తాడు, కానీ నిజమైన కవిత్వం శూన్యాలనూ పలికిస్తుంది. ఫిజిక్స్ అరుణ్ కుమార్ రాసిన "శూన్యం" అనే కవితా సంపుటి అచ్చంగా అలాంటిదే. ఇది ఓ అభ్యుదయ దృష్టిని కలిగిన యువ కవి అంతరంగ ప్రయాణం మాత్రమే కాదు, ఇది సమాజాన్ని తాత్వికంగా ప్రశ్నించే అక్షర ప్రకంపన "శూన్యం" ఇది కేవలం ఓ పదం కాదు, ఒక తాత్విక వేదన, సమాజపు శూన్యచింతనపై అక్షరలతో సాగిన పోరాట యాత్ర. ఫిజిక్స్ అరుణ్ కుమార్ ఈ కవితా సంపుటిలో శూన్యతను కేంద్రంగా పెట్టుకొని, జీవితం, సమాజం, అనుభవాలు, భావనలు, ప్రశ్నలు అన్నింటినీ గుండె సన్నివేశంగా మలిచి పాఠకుడి మస్తిష్కాన్ని తాకేలా చేశారు. అర్థాల కోసం అడుగులు శూన్యంలో కదిలిన కవి ఈ సంపుటిలోని ప్రతి కవిత ఒక ప్రశ్న. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పకుండా కవి ఆలోచింపజేస్తాడు. ఉదాహరణకు, "చివరకు ఏం మిగిలింది?" అనే కవితలో మానవ జీవిత మూల సారం ప్రేమ, శాంతి, మనోభావాల శుష్కత , అన్నింటినీ తళుక్కున చూపించేస్తాడు. చివరికి మిగిలేది ఏమిటి? అనే సున్నితమైన ప్రశ్నలో, సమకాలీన పాలీతి జీవనపు అర్థహీనతను బహిరంగం చేస్తాడు.

శూన్యం అనేది ఒక సిద్ధాంతం మాత్రమే కాదు, జీవన దిక్సూచి "శూన్యమే సత్యం అనంతం దానినైజం ...ఇవన్నీ పర్యాయ పదాలే! ఇదే నా సాపేక్షతా సిద్ధాంతం!" ఈ వాక్యాలు కేవలం భౌతిక శాస్త్ర విద్యే కాదు , ఇది కవి అంతరంగపు గణితమూ, తాత్విక రసాయనమూ. శూన్యంలో అనంతాన్ని చూసే దృష్టి .ఇది ఆధ్యాత్మికత, విజ్ఞాన శాస్త్రం, జీవిత సత్యాల మూడింటిని కలిపే పోయెటిక్ ఫార్ములా. శబ్దాల మధ్య తాత్వికత "శూన్యమే సత్యం అనంతంలో శూన్యం, శూన్యంలో అనంతం" అంటూ చెప్పిన వాక్యాలు భౌతికశాస్త్రపు "సాపేక్షతా సిద్ధాంతం"ని మానవ తత్వ దృక్పథంలోకి దిగవేస్తాయి. కవిత్వానికి ఇదొక సరికొత్త ప్రయోగం. ఇక్కడ ఫిజిక్స్ సూత్రాలు, ఫిలాసఫీ భావాలు, పోయెట్రి శబ్దాలు కలిసి ఒక అద్భుత సమ్మేళనం అందిస్తాయి.

భౌతికశాస్త్రపు దృష్టికోణంలో భావప్రపంచాన్ని పరికించిన తొలి ప్రయత్నం అరుణ్ కుమార్ ప్రత్యేకత. ఆయన పేరు ముందే "ఫిజిక్స్" పెట్టుకున్నట్టే కవిత్వానికి కూడా శాస్త్రీయంగా, దృక్కోణాత్మకంగా ద అప్రోచ్ "అయస్కాంత దిక్సూచి" లాంటి కవితల్లో గురువు అనే భావనను రసాయన, గణిత, దిక్సూచి, విశ్వ తత్వాలుగా చర్చిస్తూ విద్యా వ్యవస్థకు విలువల పాఠాన్ని అందించారు. సామాజిక వ్యథలకు శూన్యపు అర్థాలు "చివరకు ఏం మిగిలింది?" అనే కవితలో మృత్యువు, అహంకారం, అసూయ, ద్వేషం, ప్రేమలేమి ఇవన్నీ సమకాలీన సమాజంలో ఉన్న శూన్యపూరిత భావాల అన్వేషణ. ఇది కేవలం వ్యక్తిగత అంతర్ముఖత కాదు; ఇది సమాజాన్ని కవిత్వంతో ప్రశ్నించే ప్రయత్నం.

**ఉద్యమగీతాల్లా వినిపించే శబ్దాలు**

"క్రాకర్స్", "మీకు శతకోటి దండాలు", "నిశ్శబ్దంగా మండటం నేర్చుకో!" వంటి కవితలు ఆందోళనల నినాదంలా గర్జిస్తాయి. ఈ కవితల్లో ఆవేదన ఉంది, చైతన్యం ఉంది, మార్పు పిలుపు ఉంది. ప్రతి కవితా పాఠకుడి మనస్సులో "ఏం చేస్తున్నాం మనం?" అనే ప్రశ్నను నాటుతుందంటే, ఈ రచన విజయవంతమైన మార్గదర్శక పుస్తకంగా నిలుస్తుంది. భిన్న దృక్కోణంలో రచించిన కవిత్వం చదవవలసిన పాఠ్యం ఈ సంపుటి ప్రత్యేకత ఏమిటంటే ఇందులో భయపడే, భగ్నమయ్యే, విసుగుపడే కవి కాదు... ప్రశ్నించే, పోరాడే, పరిమితులను తెగ్గొట్టి ఎదిగే కవి ఉన్నాడు. సాపేక్షతా సిద్ధాంతాన్ని జీవితానికి అన్వయించే ప్రయత్నం ఇది. ఈ భిన్న పద్ధతి కవిత్వానికి ఒక కొత్త కోణాన్ని తీసుకొచ్చింది. ఫిజిక్స్ అరుణ్ కుమార్ "శూన్యం" కవితా సంపుటి ఓ ఉద్యమానికి అక్షర రూపం. భావనలలో తాత్వికత, ప్రశ్నలలో స్పష్టత, శూన్యంలో అనంతత అన్వేషణ ఇవన్నీ కలగలసిన ఒక అరుదైన రచన. ఇది సమకాలీన యువత చదవవలసిన, చర్చించవలసిన, ఆలోచించవలసిన సాహిత్యం. శూన్యంలోనూ సందేశాన్ని సృష్టించగలగిన అరుదైన కవిగా తానే శూన్యతకు శబ్దాన్ని ఇచ్చారు.

ఫిజిక్స్ అరుణ్ కుమార్ శూన్యం కవితా సంపుటి కవిత్వానికి కొత్త మానాలు వేసింది. ఇది పాఠకుడిని ఉద్దీపనకు దారి తీస్తుంది. ఇది ప్రశ్నలతో ఆలోచింపిస్తుంది. ఇది చదవాల్సిన పుస్తకం ముఖ్యంగా యువతకు, విప్లవ దృక్పథాన్ని ఆశించేవారికి. మనిషి తాలూకు భావోద్వేగాల అంతరంగంలో రాగ ద్వేష అహంకారాలను బాధ్యతగా బయటకు తీసేసి ప్రేమతో భ్రమలను జయించమంటూ బుద్ధిని సందేశాన్ని అజ్ఞానాంధకారంలో కొట్టుమిట్టాడుతు అధర్మం, అరాచకాలు, రాగద్వేషాలుతో మనశ్శాంతిని కోల్పోతున్నా వారిని సున్నితంగా హెచ్చరించారు. అరుణ్ కుమార్ గారి శూన్యం పుస్తకం అంతా బ్రతకడం కోసం కొన్ని ..బ్రతుకంటే ఏమిటో చెప్తూ కొన్ని.. చనిపోయాక కూడా బ్రతికుండేవి కొన్ని.. ఎప్పటికీ చావులేని రాతలు కొన్ని.. అక్షర అడుగులో, అంకెల మలుపులో జీవితం ఒక స్వప్నం.. జీవితం ఒక సత్యం అంటారు. ఫిజిక్స్ అరుణ్ కలం ఆకలి ఆవేదన తెలిసిన అక్షర ఆలోచనపు అనంతాన్ని కొన్ని దశాబ్దాలుగా ఆవాహనం చేసుకుని ఉత్తేజం వైపు పరుగులు పెడుతుంది. ఎన్నో ఆలోచనలు రేకెత్తించే అద్భుతమైన కవితలు అందిస్తూ, వందలమంది విద్యార్థులు ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేస్తున్నా తమ్ముడు ఫిజిక్స్ అరుణ్ కుమార్ కలం నుండి సమాజాన్ని మేల్కొలుపుతూ ఇంకా అనేక గ్రంథాలు వెలువడాలని మనసారా ఆకాంక్షిస్తూ... హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

**- జి.ఈశ్వరీభూషణం**
9381602177

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో
# మంత్రి జూపల్లి జన్మదిన వేడుకలు



**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజాసేవాభవన్ లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. హ్యాపీ బర్త్ డే కృష్ణారావ్ అన్నా అంటూ అంతా ఒకేసారి గళమెత్తి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా మంత్రిగా జూపల్లి కృష్ణారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఎనలేని సేవలందించారని కొనియాడారు. ఆయనలాంటి అనుభవజ్ఞులు జిల్లా ఇంచార్జి మంత్రిగా రావడం అదృష్టమన్నారు. ఆయన నేతృత్వంలో తన ఆదేశాలకనుగుణంగా కలిసి పనిచేస్తామని పార్టీని మరింత బలోపేతం చేసి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు మునిగెల నర్సింగ్ , నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి ,బండి దేవిదాస్ చారి ,దొగ్గలి రాజేశ్వర్, సందా నర్సింగ్, మహ్మద్ రఫీఖ్, అజయ్, రాంరెడ్డి,అతిక్ ఉర్ రహమాన్,అయాస్, మోహిన్, అల్లాబకష్, శ్రీలేఖ, జుబేదా, తదితరులు పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అర్హులైన వారికి
# 17 వేల రేషన్ కార్డులు ఇచ్చాం

- నియోజకవర్గంలో తాగునీటి సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు
- గడిచిన 9 సంవత్సరాలలో బీఆర్ఎస్ చేసింది శూన్యం
- ఇసుక, బియ్యం, భూ దందాలను నివారించాం
- మైనింగ్ కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద



**మందమర్రి, మహా :** తెలంగాణ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అర్హులైన నిరుపేదలకు 17 వేల రేషన్ కార్డులు అందజేసిందని మైనింగ్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద స్పష్టం చేశారు. ఆదివారం మందమర్రి క్యాంపు కార్యాలయం బీ1, లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రభుత్వ పాలనలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 17వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత మాదేనని పేర్కొన్నారు. చెన్నూరు నియోజకవర్గం వ్యాప్తంగా తాగునీటి సమస్య, నాళాలు, సిసి రోడ్లు అస్తవ్యస్తంగా ఉంటే తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలలో కాలంలోనే మంచినీటి సమస్యను పరిష్కరించామని వెల్లడించారు. అంతే కాకుండా నియోజకవర్గంలో ఇసుక, రేషన్ బియ్యం, భూ దందా మాఫియాలను పూర్తిగా అరికట్టామని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ మూడు దందాలు నియోజకవర్గంలో లేవని చెప్పారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలలో చెన్నూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది శూన్యమని ఘాటుగా విమర్శించారు. స్థానికంగా ఉండకుండా హైదరాబాద్ కు పరిమితమైన గత ఎమ్మెల్యే సుమన్ పాలనపై విసికి వేసారిన నియోజకవర్గ ప్రజలు తనను అధిక మెజార్టీతో గెలిపించి పట్టం కట్టారని అన్నారు. అమృత్సర్ పథకం కింద నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయలు వస్తే వాటిని తాగునీరు కొరకు ఉపయోగిస్తున్నామని వెల్లడించారు. అంతేకాకుండా బతుకమ్మ వాగు దగ్గర నుండి 43 కోట్ల రూపాయల వ్యయంతో గోదావరి నీటిని చెన్నూరుకు తీసుకువచ్చేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నామని చెప్పారు. రానున్న 15 సంవత్సరాల లో చెన్నూరులో తాగునీటికి ఎలాంటి డోకా లేదని వెల్లడించారు. నియోజకవర్గ వ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న పాఠశాలలు, కళాశాల, డిగ్రీ విద్యాలయాల ఆధునిక కొరకు నిధులు వెచ్చించి పనులు పూర్తి చేసామని అన్నారు. ఉపాధ్యాయులను భర్తీ చేసి ఈ సంవత్సరంలో ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్యను రాష్ట్రవ్యాప్తంగా 15% పెంచామని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన విద్యను అందించేందుకు చెన్నూరు నియోజకవర్గం సోమన్ పల్లి లో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మాణాన్ని చేపట్టేందుకు అన్ని అనుమతులు వచ్చాయని స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు మందమర్రిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ గృహాలు అందిస్తామని హామీ ఇచ్చి యాద మరిచిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 నివాస గృహాలను మంజూరు చేస్తే వాటిని అర్హులైన పేదలు నిర్మించుకుంటున్నారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి పథకాలపై ప్రజల్లో ఆనందాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.

# కొత్త పట్టాదారు రైతుకు బీమా అవకాశం

### ఈనెల 13 వరకు దరఖాస్తుకు గడువు
### మండల వ్యవసాయ అధికారి విద్యాదారి



**ఇబ్రహీంపట్నం, మహా:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం మండలం వ్యవసాయ అధికారి విద్యాదారి రైతులను కోరారు. రైతులు నూతనంగా పట్టా పాస్ పుస్తకాలు పొందిన, చిన్న సన్నకారు రైతులు, మహిళా రైతులు, కొత్తగా భూమి కొన్న రైతులు, గతంలో భూమి ఉండి బీమా చేయించుకోని రైతులు, బీమా వివరాలలో మార్పు కొరుకునే? రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని, ఈనెల 13 లోపు దరఖాస్తు చేసుకొవాలని, మండల వ్యవసాయ అధికారి విద్యాదారి రైతులకు సూచించారు.

**రైతు బీమా దరఖాస్తుకు చివరి తేదీ అవకాశం.....**

రైతు బీమాలో వివరాలు మార్చుకోవడానికి అవకశం కల్పించడం జరిగింది. ఉదా: ఇంటి పేరు/ పేరు మార్పు, నామిని పేరు/వివరాల మార్పుకు దరఖాస్తు చేసుకొవచ్చని అధికారి తెలిపారు. రైతు బీమా నమోదు చేసుకోవడానికి బీమా ఫారం, పట్టాదార్ పాస్ పుస్తకం, నామిని ఆధార్ కార్డు, రైతు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో స్వయంగా వ్యవసాయ అధికారి కార్యాలయానికి వెళ్లి, వ్యవసాయ విస్తరణ అధికారి (క్లస్టర్ ఎ.ఇ.ఓ) కు దరఖాస్తు చేయించుకోవాలని సూచించారు. బీమా దరఖాస్తు చేసుకోవడానికి 18 నుండి 59 సంవత్సరాల వరకు వయసు కలిగి ఉండాలని, ఈనెల 13 గడువు విధించడం జరిగిందని తెలిపారు. గతంలో రైతు బీమా చేయించుకున్న రైతులు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఆమె అన్నారు.

# బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలకు రిజర్వేషన్లు?

- రాష్ట్ర ముస్లింలపై బీజేపీకి ఎందుకు చిన్న చూపు
- బీసీల 42శాతం రిజర్వేషన్లకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి
- బిజెపి ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలి లేదంటే రాజీనామా చేయాలి
- ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి అందర్నీ కలుపుకొని పోవాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్



**రంగారెడ్డి జిల్లా మహా:** రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలోని సిపిఎం పార్టీ రంగారెడ్డి కమిటీ ఆధ్వర్యంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను సాధించుకోవడానికి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సీపీఎం నాయకులు కే.అరుణ్ కుమార్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలకు 42% రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రం నుంచి ఎన్నికైన బిజెపి ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని లేదంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు.

**రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లు....**

రాష్ట్రంలో కులగణన పూర్తి అయింది. దాని ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి, ఈ మేరకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టగా అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి అన్నారు. రాష్ట్ర సర్కారు బిల్లును కేంద్రానికి పంపిందని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందన్నారు. దీనివల్ల స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఆలస్యమవుతున్నదని అయితే దీని సాకుగా చూపెట్టి గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులను కేంద్రం అడ్డుకుంటుందన్నారు.

**బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలకు రిజర్వేషన్లు..?...**

బీసీల రిజర్వేషన్లలో ముస్లింలను తొలగించాలని అక్రమ డిమాండ్ ను బిజెపి ముందుకు తీసుకొస్తున్నదన్నారు. గుజరాత్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ లాంటి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేస్తూ తెలంగాణలో మాత్రం అమలు చేయకూడదని అడ్డుతలగడమేంటని ప్రశ్నించారు. దీనిపై సామాజిక న్యాయం కోరే శక్తులన్నీ ఆలోచించాలన్నారు.

**బీసీలకు అనుకూలం అంటూనే వ్యతిరేకిస్తున్న బిజెపి శక్తులు...**

ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తూ మొత్తం రిజర్వేషన్లను నిర్లక్ష్యం చేస్తూ బిజెపి రాజ్యాంగాన్ని నిరుపయోగంగా మారుస్తున్నదన్నారు. అందులో భాగంగానే బీసీల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నదన్నారు. బీసీలకు అనుకూలం అంటూనే బిజెపి నాయకులైన బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్నారన్నారు. రాష్ట్రంలో బిజెపి ఎంపీలు 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అమలు జరపడానికి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే వారు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామేల్, తాడిగళ్ల భాస్కర్, దుబ్బాక రామచందర్, ఏర్పుల నరసింహ, బి.జగదీష్ జిల్లా కమిటీ సభ్యులు ఆలంపల్లి నరసింహ రావుల జంగయ్య శ్రీనివాస్ రెడ్డి గోరెంకల నరసింహ,డి కిషన్, రుద్ర కుమార్, పి జగన్, సుమలత, ప్రజాసంఘాల నాయకులు పి.విష్ణు ష్,ఎస్.పురుషోత్తం, యాదయ్య, శంకర్, బ్రహ్మయ్య, నర్సింహా తదితరులు పాల్గొన్నారు



## సంతోషంలోనే కాదు ఆపదలోను స్నేహితులు

**రంగారెడ్డి జిల్లా మహా:** గుండెపోటుతో అకాల మరణం చెందిన, స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకున్న తోటి స్నేహితులు. యాచారం మండలంలోని, చౌదర్ పల్లి గ్రామానికి చెందిన మారోజు సద్గుణచారి కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న, యాచారం మండలం, నంది వనపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20089వ సంవత్సరంలో కలిసి పదవ తరగతి చదివిన స్నేహితులు, మృతుడి కుటుంబానికి అండగా నిలిచారు. తోటి పూర్వ విద్యార్థులు అంతా ఏకమై తన స్నేహితుని కుమార్తె పేరు మీద రూ. 50 వేలు ది హైదరాబాద్ డిస్టిక్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో 15 సంవత్సరాల వరకు ఫిక్స్డ్ డిపాజిట్ చేసిన స్నేహితులు, ఆదివారం డిపాజిట్ బాండును సద్గుణచారి కుటుంబ సభ్యులకు అందజేశారు. తన భర్త మరణాన్ని జీర్ణించుకోలేని స్థితిలో ఉన్న మా కుటుంబానికి అండగా నిలిచినందుకు, మృతుడి భార్య, సద్గుణచారి స్నేహితులకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. దీనిపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మృతునికి ఒక కూతురు, కుమారుడు, భార్య ఉన్నారు. సంతోషంలోనే కాదు ఆపదలో కూడా అండగా ఉంటారని స్నేహితులు నిరూపించారు.



# ఇబ్రహీంపట్నంలో ఘనంగా పోచమ్మ దేవి బోనాలు

### బోనమెత్తిన పట్నం ఆడపడుచులు.. అంగరంగ వైభవంగా బోనాల ఊరేగింపు

**రంగారెడ్డి జిల్లా, మహా:** ఇబ్రహీంపట్నంలోని వివిధ కాలనీలలోని పోచమ్మ దేవి గుడిలలో భక్తులు బోనాలు సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రతీకకు ప్రతిరూపంగా నిలిచే బోనాలు ఆషాఢ మాసం నుంచి శ్రావణమాసం వరకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నంలో పొట్టేలుల రథంపై అమ్మవారిని ఊరేగించి, అంగరంగ వైభవంగా పోచమ్మ దేవి అమ్మవారి బోనాలు భక్తిశ్రద్ధలతో భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్నంలోని ఆడపడుచులు బోనమెత్తగా, శివసత్తుల ఆటలతో, పోతురాజుల విన్యాసాలతో, యువకుల కేరింతలతో డప్పుల మోతలతో, ఎంబిఆర్ నగర్ కాలనీవాసులు ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి బోనాలను సమర్పించారు. పలువురు భక్తులు పోచమ్మ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలు సుభిక్షంగా ఆయురారోగ్యాలతో అందరూ బాగుండాలని అమ్మవారిని కోరినట్లు భక్తులు తెలిపారు. ఈ బోనాల కార్యక్రమంలో టేకుల హనుమంత్ రెడ్డి, టేకుల రామ్ రెడ్డి, ఎడ్ల నాగేష్, పలువురు నాయకులు, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా బీజేపీ నాయకులు కలిసికట్టుగా పని చేయాలి

### డివిజన్ అధ్యక్షులు వినయ్ రెడ్డి

**రాజేంద్రనగర్ మహా ;** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని, కాటేదాన్ బిజెపి కార్యాలయంలో, డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో, బిజెపి డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. పార్టీ కార్యక్రమాల్లో బిజెపి నాయకులు చురుకుగా పాల్గొన్నలి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. రేషన్ కార్డులు వేల సంఖ్యలో దరఖాస్తులు తీసుకొని వందల సంఖ్యలో కూడా రేషన్ కార్డు ఇవ్వలేకపోయారని దుయ్యబట్టారు. డివిజన్ ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న, రేషన్ కార్డులను కాంగ్రెస్ పార్టీ నాయకులకే అందజేశారని ఆరోపించారు. స్థానిక సంస్థ ఎన్నికలలో బిజెపి అధిక సీట్లు సాధించాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపి పార్టీ సిద్ధంగా ఉండాలన్నారు. మామూలు కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీ తేజస్వి సూర్య, నేడు ఉన్నత స్థానాలకు ఎదిగారు. బిజెపి పార్టీలో కష్టపడ్డ వారికి అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా అందరు కలిసికట్టుగా పనిచేయాలని బిజెపి ముఖ్య నాయకులు సూచించారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జోగు రవి, అడి కె,రాజు, పాండు యాదవ్, మురళీధర్ రెడ్డి, రమణ గుప్తా, ఆంజనేయులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# వైభవంగా తీజ్ వేడుకలు..

### సంప్రదాయ దుస్తుల్లో మెరిసిన యువతులు

**ఆమనగల్లు, మహా :** గిరిజన సంస్కృతికి ప్రతీకైన తీజ్ వేడుకలు ఆదివారం కడ్తాల మండలం కొండ్రిగాని బోడు తండాలో వైభవంగా జరిగాయి. 9రోజులు పాటు పూజలు చేసి చేసిన మొలకల బుట్టలను ఆలయంలో ఉంచారు. అనంతరం యువతులు, చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి బుట్టలను ఎత్తుకుని తండాలో ఊరేగింపు నిర్వహించారు. సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. ప్రజలు పాడి,పంటలతో చల్లగా చూడాలనివేడుకున్నారు.ఈ వేడుకలకు ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చంద్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, పిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్,ప్యాక్స్ చైర్మన్ గంప వెంకటేష్, మార్కెట్ చైర్మన్ యాట గీత నర్సింహా, కడ్తాల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచ్య నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గిరిజన యువతులు తమ ఆచారం ప్రకారం ప్రజాప్రతినిధులకు మొలకలు అందజేసి తీజ్ శుభాకాంక్షలు తెలిపారు.



# భూ సమస్యలకు పరిష్కారం దొరికేనా?

## నిర్ణీత గడువులోగా భూ భారతి దరఖాస్తుల పరిష్కారం కష్టమేనా?

### రెవెన్యూ ఉద్యోగులకు సవాల్ గా మారిన సమస్య

### సిబ్బంది కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రెవెన్యూ శాఖ

### ఇప్పటివరకు నామమాత్రంగానే దరఖాస్తుల పరిష్కారం




సిబ్బంది కొరతతో అధికారుల ఇక్కట్లు

**వరంగల్ మహా;** గత ప్రభుత్వంలో ధరణి వల్ల అనేక మంది రైతులు భూ సమస్యలతో బాధపడ్డారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టాన్ని తీసుకవచ్చినా పరిష్కరించడంలో జాప్యం తప్పడం లేదనే చెప్పాలి. భూ భారతి చట్టంపై గ్రామాల్లో సదస్సులు నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించినప్పటికీ వాటిని పరిష్కరించడం రెవెన్యూ ఉద్యోగులకు సవాల్ గా మారింది. ఆగస్టు 15 లోపు సదస్సులో తీసుకున్న దరఖాస్తులను పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన రెవెన్యూ శాఖలో సిబ్బంది లేక అధికారులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమయం దగ్గర పడుతుండటంతో అధికారులు ఉరుకులు పరుగులు పెడుతున్న పనులు మాత్రం పూర్తి కావడం లేదు. భూ సమస్యల పై రైతుల నుంచి ఉమ్మడి జిల్లా పరిధిలో దరఖాస్తులు ఎక్కువ సంఖ్యలో రావడంతో గ్రామాల వారిగా వాటిని పరిశీలిస్తున్నారు. గడువు లోపు తీసుకున్న దర ఖాస్తుల్లో సగం కూడా పూర్తి అయ్యే పరిస్థితి మాత్రం కనిపించడం లేదు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో జూన్ 3 నుంచి 20 వరకు గ్రామ స్థాయిలో భూ భారతి చట్టం అమ లుపై సదస్సులను నిర్వహించారు. గ్రామాల్లో రైతుల నుంచి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఉమ్మడి జిల్లా పరిధిలో దరఖాస్తులు రావడంతో గ్రామాల వారీగా వాటిని అధికారులు పరిశీలిస్తున్నారు. అవసరమైన వాటికి రైతులకు నోటీసులు ఇవ్వడంతో పాటు తహశీల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే వాటిపై దృష్టి పెట్టి పరిష్కరిస్తున్నారు. ఇక కలెక్టర్, ఆర్డీవో స్థాయిలో చర్యలు తీసుకునే వాటిని పంపిస్తున్నారు. ప్రభుత్వం ఆదేశించిన నిర్దిష్ట గడువులోపు తీసుకున్న దరఖాస్తులో సగం కూడా పరిష్కారం అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఉమ్మడి జిల్లా పరిధి లో మొత్తం సుమారు 2 లక్షల 26 వేల 961 దరఖాస్తులు రైతుల నుంచి రాగా వాటిని పరిశీలన చేపట్టగా ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లా పరిధిలో దాదాపు 10 వేల వరకు మాత్రమే పరిష్కరించారు. ఉమ్మడి జిల్లాలోని హన్మకొండ 34973, వరంగల్ 53933, జనగామ 17867, మహబూబాబాద్ 39419, ములుగు 32118, భూపాలపల్లి 48651 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ప్రధానంగా భూములకు సంబంధించిన చిన్న సమస్యలతో పాటు పెద్ద సమస్యలకు సంబంధించిన దరఖా స్తులు కూడా వచ్చాయి. వీటిలో ప్రధానంగా భూములకు సంబంధించి మిస్సింగ్ సర్వే నెంబర్లు, పెండింగ్ మ్యుటేషన్స్, భూముల విస్తరణ, భూముల వర్గీకరణ, పేరు మార్పిడి, సాదా బైనామా భూములు, అసైన్డ్ భూములు, నిషేధిత జాబితా భూములకు సంబంధించి ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. భూభారతికి సంబంధించి రెవెన్యూ సదస్సులు పూర్తి కాగానే ఈ భూములపై అధికారులు దృష్టి పెట్టారు. ఆయా గ్రామాలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను మండల తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, ఆర్ఐ లు ఇతర ఉద్యోగులు మొదట పరిశీలించి వాటిని విభజించి పరిష్కరిస్తున్నారు. గ్రామాల్లో క్షేత్రస్థా యిలో పరిశీలించి భూములకు సంబంధించి రైతులకు నోటీసులను జారీ చేశారు. ఆ దరఖా స్తులన్నింటిని ఆన్ లైన్ లో నమోదు చేశారు. ప్రతీరోజు కొన్ని దరఖాస్తులను పరిశీలిస్తూ పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో సాదా బైనామాలకు సంబంధించి ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. ఈ భూములకు సంబంధించి కోర్టు తీర్పు వెలువడిన తర్వాత వాటిని పరిష్కరించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. నిషేధిత భూములతో పాటు అసైన్డ్ భూములు, పీవోటీ భూములకు సంబంధించి దరఖాస్తులను కూడా ఎక్కువగా పరిష్కరించడం లేదు. ప్రస్తుతం అన్ని మండల స్థాయిలో భూములకు సం బంధించి పేరులో జరిగిన పొరపాట్లు, వంశపారంపర్యంగా వచ్చే భూముల సమస్యలు, పెండింగ్ మ్యుటేషన్లు, భూముల విస్తీర్ణం కు సంబంధించిన సమస్యల తో పాటు చిన్న చిన్న సమస్యలతో వచ్చిన దరఖాస్తులు మాత్రమే అధికారులు ఎక్కువగా పరిష్కరిస్తున్నారు. మిగతా భూముల పై అధికారులు ఇంకా దృష్టి పెట్టడం లేదు. ప్రభుత్వం పేదలకు కేటాయించిన అసైన్డ్ భూములకు సంబంధించి వారసులతో పాటు కొన్నవారు ఉండటంతో వాటిని ఇంకా పరిష్కరించడం లేదు. కోర్టు పరిధిలో ఉన్న భూములను ముట్టుకోవడం లేదు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిన రెవెన్యూ శాఖలో కిందిస్థాయి సిబ్బంది లేకపోవడం దరఖాస్తుల పరిష్కారానికి జాప్యం జరుగుతోంది. రెవెన్యూ సదస్సులో దరఖాస్తుల భారీగా రాగా పరిష్కరించేందుకు ప్రస్తుతం మండలాల్లో ఉన్న సిబ్బంది సరిపోవడం లేదనే చెప్పాలి. మండలాల పరిధిలో తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు మాత్రమే ఉన్నారు. గ్రామస్థాయిలో వివరాలు అందించేందుకు వీఆర్ వోలు, వీఆర్ ఏ లు లేరు. పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శు లను కొంత మేర వినియోగిస్తున్న గ్రామస్థాయిలో వివరాలను సేకరించేందుకు మాత్రం ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ ఏలు, వీఆర్వోలను నియమించేందుకు సిద్ధమైన ఇప్పటివరకు నియమించకపోవడం వల్ల క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం రెవెన్యూ దరఖాస్తులన్నీ ఆగస్టు 15 లోపు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వం గడువు పెంచితే తప్ప పరిష్కారం అయ్యే పరిస్థితి కానరావడం లేదు.

# 14 ఆగస్ట్ రైతు బీమా దరఖాస్తుకు గడువు

**కాటారం, మహా :** రైతు బీమా రెన్యువల్ గడువు ఆగస్టు 14 తో ముగుస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి జాడిబాబు ఒక ప్రకటన లో తెలిపారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 15 నుంచి తదుపరి ఆగస్టు 14 వరకు భీమా చెల్లుబాటులో ఉండగా రెన్యువల్ లేదా కొత్తగా నమోదు కావాలనుకునే రైతులు సమీపంలోని ఏఈఓ లేదా రైతు వేదికలో గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులకు సూచించారు.పాస్ బుక్ ఆధార్, నామిని వివరాలు తాజాగా ఉండాలని తెలిపారు.రైతు కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బీమా పథకం రెన్యూవల్ ప్రక్రియ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కొనసాగుతుంది 2018 ఆగస్టు 15 నుంచి అమల్లో అమల్లోకి వచ్చింది ఈ పథకంలో 18 నుండి 59 ఏళ్ల వయసుగల పట్టాదార్ పాస్ బుక్ కలిగిన సాగు రైతులు అర్హులు ప్రమాదం అనారోగ్యం లేదా ఇతర కారణాలవల్ల రైతులు మరణించిన పక్షంలో నామినికి ఎల్ఐసి ద్వారా ఐదు లక్షలు ఒకేసారి అందజేస్తారు ప్రీమియం మొత్తాన్ని పూర్తిగా ప్రభుత్వం చెల్లిస్తుంది. మరణం సంభవించిన వెంటనే ఏ ఈ ఓ కు సమాచారం ఇచ్చి అవసరమైన పత్రాలు సమర్పించాలి . జూన్ 5.2025 వరకు పట్టా పాస్ బుక్ పొందిన రైతులు అర్హులని జిల్లా వ్యవసాయ అధికారి జాడి బాబు వెల్లడించారు.

# అమెరికా దుశ్చర్యలను వ్యతిరేకించండి


## ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### రైతు సంఘం నాయకులు సోమిడి శ్రీనివాస్




**వరంగల్ మహా;** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశ దిగుమతులపై 50% సుంకం విధించడానికి నిరసిస్తూ ఈనెల 13వ తేదీన కార్యక్రమం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ జాతీయ సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా శివనగర్ తమ్మెర భవన్ లో రైతు సంఘం నాయకులు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కార్మిక రైతు సంఘాల నాయకులు గన్నారపు రమేష్ ఈసం పెల్లి బాబు రాచర్ల బాలరాజు ఆరూరి కుమార్ ముక్కెర రామస్వామి లు మాట్లాడారు. రష్యా నుండి భారతదేశం చమురు దిగుమతి చేసుకోవద్దని అమెరికా బెదిరిస్తున్నదని వారు విమర్శించారు. ప్రపంచంలో ప్రతి దేశానికి ఇతర దేశాలతో వర్తక వాణిజ్యాలు చేసుకునే హక్కు ఉన్నదని అంటూ భారత సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టవద్దని మోడీ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు .అలాగే భారత వ్యవసాయ రంగంపై ప్రభావం చూపే అమెరికాతో జరిపే ద్వైపాక్షిక ఒప్పందాలను చేసుకోవద్దని మోడీని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మొగిలి ప్రతాపరెడ్డి వీరగోని శంకరయ్య అక్కెనపల్లి యాదగిరి భైరబోయిన ఐలయ్య, ఇంద్రసేన, వల్లందాస్ కుమార్, గంట శంకర్, రఘుసాల సుమన్, యాకూబ్ పాషా పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు, పలారం బండి మహోత్సవం



పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని

**హన్మకొండ మహా;** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పేరుగాంచిన రాగన్న దర్వాజా పోచమ్మ బోనాలు, అమ్మవారి పలారం బండి ఊరేగింపు మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వారి అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేకత, సాంప్రదాయాలకు ప్రతిబింబమైన ఈ బోనాల పండుగ ప్రజలందరికి సుఖశాంతులు, ఐశ్వర్యం ప్రసాదించాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. ప్రజా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధి మరింత వేగవంతం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అమ్మవారి పలారం బండి ఊరేగింపు ఐకమత్యం, ఆధ్యాత్మికత, ఆనందోత్సాహ వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా విజయవంతంగా పూర్తవ్వాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను ప్రత్యేకంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.

# దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక టీం: సిఐ నరేష్ కుమార్



**భూపాలపల్లి, మహా :** భూపాలపల్లి పట్టణంలోని లక్ష్మీ నగర్ లో జరిగిన దొంగతనాల నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేసినట్లు పట్టణ సిఐ డి నరేష్ కుమార్ తెలిపారు దొంగతనాలపై రెండు ఫిర్యాదులు అందగా కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించినట్లు తెలిపారు. భూపాలపల్లి లోని అన్ని కాలనీల ప్రజలు సి సి కేమరాలు ఏర్పాటు చేసుకోవాలని,ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనపడినట్లైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి పట్టణ సీఐ డీ.నరేష్ కుమార్ మాట్లాడుతూ శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు లక్ష్మీనగర్ లో చోరీలకి పాల్పడి, విలువైన ఆభరణాలు మరియు నగదును దొంగలించారని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి.. చదువు రాకేష్ రెడ్డి యొక్క 13.4 తులాల బంగారు ఆభరణాలు, 7 తులాల వెండి, 70 వేల రూపాయల నగదు,బడితల సంతోష్ కి సంబంధించిన సుమారు 11 తులాల బంగారు ఆభరణాలు, 24 తులాల వెండి ఆభరణాలు,58 వేల నగదును గుర్తుతెలియని దొంగలు దొంగలించారని ఫిర్యాదులు అందాయని సి ఐ తెలిపారు.

### ఆరోగ్య మిత్ర..! ఆరోగ్య యాత్ర..!" ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం



**కాటారం, మహా :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాముత్తారం మండలం, బి.సి.హెచ్.సి - దండుపల్లి ,తక్కలగూడెం ఏజెన్సీ గ్రామాలలో "ఆరోగ్య మిత్ర..! ఆరోగ్య యాత్ర..!" ఆధ్వర్యంలో, బీమ్ చిల్డ్రన్ హ్యాపీనెస్ సెంటర్స్ బృందం సహకారంతో ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. డాక్టర్ శ్రీనాథ్ మార్గదర్శకత్వంలో ఆరోగ్య అవగాహన, సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు.గ్రామ ప్రజలకు ఉచిత జనరల్ హెల్త్ చెకప్, మందుల పంపిణీ చేశారు. సుమారు 250 మంది గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఆరోగ్య చిట్కాలు, జీవనశైలిలో పాటించవలసిన నియమాలను సూచించారు. పి ఆర్ సి కమిటీ చైర్మన్, టీజీఎంసి డాక్టర్ నరేష్ కుమార్,బి.సి.హెచ్.సి దండుపల్లి,తక్కలగూడెం ఏజెన్సీ గ్రామాలని దత్తత తీసుకున్నట్లు ప్రకటించారు. గ్రామ ప్రజలకు అవసరమైన ఉచిత వైద్య సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ యాసీన్, డాక్టర్ లోకేష్, డాక్టర్ నవనీత్ తో పాటు కేఎంసీ ఎంబిబిఎస్ విద్యార్థులు పాల్గొని సేవలందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, నిర్వాహకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# రెడ్డి గాండ్ల కుల ద్రోహి బీజేపీ నాయకుడు చల్ల నారాయణరెడ్డి

### మీడియా సమావేశంలో ధ్వజమెత్తిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కాటారం, మహా:** రెడ్డిగాండ్ల కుల ద్రోహి చల్లా నారాయణరెడ్డి అని ఆదివారం గారేపల్లిలోని బిఎల్ఎం గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. పూర్వం నుండి మా కులం గాండ్ల అని బీసీ (బీ 6) సర్టిఫికెట్లు పొంది విద్యా ఉద్యోగం రాజకీయం తదితర రంగాలలో కులస్తులు గాండ్ల కులస్తులుగానే పరిగణించారని ఆయా రంగాలలో ఉద్యోగస్తులుగా నాయకులుగా విద్యావంతులుగా లబ్ధి పొందారని కాంగ్రెస్ పార్టీకి చెందిన రెడ్డి గాండ్ల కుల నాయకులు తెలిపారు.సుమారు 30 ఏళ్ల క్రితం కాటారం మండల కేంద్రానికి చెందిన చల్లా నారాయణరెడ్డి కొందరు కులస్తులను చేరదీసి మహాదేవపూర్ బ్లాక్ లో సమావేశం పెట్టి మేము గాండ్ల కులం కాదు రెడ్డి గాండ్ల కులస్తులమని తీర్మానం చేసి రెడ్డి గాండ్ల కులాన్ని వెనుకబడిన తరగతుల జాబితాలో కలపాలని లిఖితపూర్వక దరఖాస్తును అప్పటి ప్రభుత్వానికి ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఆదరఖాస్తు లో చల్ల నారాయణ తో పాటు,కులస్తులు సంతకాలు చేసి ప్రభుత్వానికి సమర్పించిన దరిమిలా విచారణ చేసిన ప్రభుత్వం రెడ్డి గాండ్ల కులం పేరు ఏ రిజర్వేషన్ జాబితాలో లేనందున ఓసి కులంగా పరిగణించి మనం పొందుతున్న బీసీ ధ్రువీకరణ పత్రాలను నిలుపుదల చేశారని, శ్రీధర్ బాబు మన కులానికి నష్టం చేస్తున్నారని బిసి ఇవ్వమంటే ఇవ్వడం లేదని సత్యదూర మని చల్లా నారాయణరెడ్డి దుష్ప్రచారాన్ని చేయడాన్ని తీవ్రంగా విమర్శించారు.వివిధ సందర్భాలలో గాండ్ల కుల నాయకులు ఇట్టి విషయాన్ని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా సాంకేతికంగా న్యాయబద్ధంగా కుల పూర్వాపరాలను విచారణ చేసిన దరిమిలా మీ పోరాటానికి తగిన సహాయ సహకారాలు అందిస్తానని తెలుపగా ఇంకా మా కులాన్ని వెనుకబడిన తరగతుల జాబితాలో కలపలేదని రాజకీయ దురుద్దేశంతో శ్రీధర్ బాబు పైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. కుల ద్రోహి అంటే ఆయా కులానికి చెందినవారు కులానికి నష్టం కలిగించినట్లయితే వారు ద్రోహులుగా ముద్ర పడతారు. ఉన్న బీసీని పొడగొట్టి కులానికి ద్రోహం చేసింది చల్ల నారాయణరెడ్డి , అతని నాయకత్వంలోని కొందరు వ్యక్తులని అందుకు చల్ల నారాయణరెడ్డి కుల ద్రోహని ఆరోపించారు. ఇకనైనా చిల్లర ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. చల్ల నారాయణ అనేకమంది కులస్తులను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా నష్టపరిచినారని, ఎంతోమంది పై దాడులు చేసి ఇబ్బందులకు గురి చేసినారని వారు తీవ్రంగా ఆరోపించారు. ఇకనైనా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పైన అసత్యపు ఆరోపణలు మానుకొని కులానికి చేసిన ద్రోహాన్ని సరిచేయాలని అందుకు పూర్తి బాధ్యత చల్ల నారాయణ వహించాలని కుల నాయకులు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి,నాయకులు చీర్ల తిరుపతి రెడ్డి,గంగిరెడ్డి లచ్చిరెడ్డి,మాజీ సర్పంచ్ సి తిరుపతి రెడ్డి,మండల రైతు సంఘం అధ్యక్షుడు తోడే మాధవ రెడ్డి,బొమ్మన బాపురెడ్డి కామెడీ వెంకటరెడ్డి,కంకణాల రఘునందన్, చినాల రమేష్,మల్లారెడ్డి,అయిత మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# చంద్రబాబు అనే వ్యక్తి అప్రజాస్వామిక, అరాచక వాది: వైఎస్ జగన్



**తాడేపల్లి:** ప్రస్తుతం ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు అనే వ్యక్తి అప్రజాస్వామిక, అరాచక వాది అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. రౌడీ రాజకీయాలు తప్ప ప్రజల అభిమానాన్ని, ప్రజల మనసును గెలుచుకుని రాజకీయాలు చేసే వ్యక్తి కాదని జగన్ దుయ్యబట్టారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యానికి పాతర వేస్తూ చంద్రబాబు చేస్తున్న నిస్సిగ్గు, బరితెగింపు రాజకీయాలపై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'చంద్రబాబు కుట్రలు చేసి, దాడులు, దౌర్జన్యాలు చేసి, అబద్ధాలు చెప్పి, మోసాలు చేసి, వెన్నుపోట్లు పొడిచి కుర్చీని లాక్కోవాలని చూస్తారని అనడానికి మరోమారు మన కళ్లెదుటే రుజువులు కనిపిస్తున్నాయి. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యానికి పాతర వేస్తూ ఆయన చేస్తున్న నిస్సిగ్గు, బరితెగింపు రాజకీయాలే దీనికి సాక్ష్యాలు. ముఖ్యమంత్రిగా తనకున్న అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగనీయకుండా, కుట్రపూరితంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు, ఆయన అడుగులకు మడుగులొత్తే కొంతమంది అధికారులు, టీడీపీ అరాచక గ్యాంగులు, ఈ గ్యాంగులకు కొమ్ము కాసే మరి కొంతమంది పోలీసులు వీరంతా ముఠాగా ఏర్పడి అక్కడి ఎన్నికను హైజాక్ చేయడానికి దుర్మార్గాలు, దారుణాలకు పాల్పడుతున్నారు' అని జగన్ విమర్శించారు. ఈ క్రమంలోనే చంద్రబాబు అమలు చేస్తున్న కుట్రపూరిత పథకాల్ని వైఎస్ జగన్ ట్వీట్ రూపంలో ప్రస్తావించారు. పులివెందుల, ఒంటిమిట్ట ZPTCల్లో ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చింది మొదలు పోలీసుల అరాచకాలు పెరిగిపోయాయి. వందలమంది వైయస్సార్‌సీపీ, నాయకులను కార్యకర్తలను బైండోవర్ చేశారు. తమ జీవితంలో ఎప్పుడూ పోలీస్‌స్టేషన్ గడపతొక్కని వారిని, ఎలాంటి కేసులు లేనివారిని కూడా బైండోవర్ చేసి, వైఎస్సార్‌సీపీ తరపున పనిచేస్తున్నవారిని, ప్రచారంచేస్తున్న వారిని పోలీసులను ఉపయోగించుకుంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇది ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఎన్నికల్లో భయాన్ని నింపడానికి ఆగస్టు 5న పులివెందులలో ఓ వివాహానికి హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులపై టీడీపీ గ్యాంగులు దాడిచేశాయి. ఈ ఘటనలో అమరేష్‌రెడ్డి, సైదాపురం సురేష్‌రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. అడ్డుకోబోయిన పెళ్లివారిని, శ్రీకాంత్, నాగేశ్, తన్మోహన్ రెడ్డి తదితరులపైనా దాడికిదిగారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరపున పనిచేస్తే ఇలానే దాడులు చేస్తామంటూ హెచ్చరికగా దీనికి పాల్పడ్డారు. ఆగస్టు 6న ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న బీసీ యాదవ సామాజికవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ MLC రమేష్ యాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు వేల్పుల రామలింగారెడ్డిలను హత్యచేయడమే లక్ష్యంగా నల్లగొండువారిపల్లెవద్ద వారు ప్రయాణిస్తున్న కారుపై టీడీపీ గ్యాంగులు కర్రలు,రాళ్లు, రాడ్లతో దాడిచేసి, వీరిని తీవ్రంగా గాయపరిచారు.

### పులివెందుల, ఒంటిమిట్ట

# జడ్పీటీసీ ఉప ఎన్నికలు

### ఈసీ ఆదేశాలా టీడీపీ బేఖాతర్



**వైఎస్సార్:** జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రచారం ముగిసినప్పటికీ, స్థానికేతర కూటమి నేతలు ఒంటిమిట్టలో తిష్టవేశారు. హరిత హోటల్ వేదికగా టీడీపీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు మకాం వేశారు. ప్రచార సమయం ముగిసిన తర్వాత కూడా టీడీపీ నేతలు హరిత హోటల్ వేదికగా కుట్ర రాజకీయాల్ని నెరుపుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈసీ ఆదేశాలను బేఖాతరు చేస్తూ, హోటల్ యాజమాన్యం, స్థానిక పోలీసుల మద్దతుతో కూటమి నేతలు అక్కడే ఉండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై ఎన్నికల సంఘం స్పందించాల్సిన ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## జీతం వచ్చిన ఐదు నిమిషాలకే ఉద్యోగి రాజీనామా




ఉద్యోగం దొరక్క కొంతమంది బాధపడుతుంటే.. ఉన్న ఉద్యోగంలో ఇమడలేక కొందరు రాజీనామాలు చేస్తున్నారు. ఉద్యోగంలో చేరిన కేవలం ఒక నెల తరువాత ఒక ఉద్యోగి రాజీనామా చేసిన సంఘటన సోషక్ నీడియాలో వైరల్ అవుతోంది. హ్యూమన్ రిసోర్స్ ప్రొఫెషనల్ ప్రియవర్షిణి చేసిన లింక్డ్ఇన్ పోస్టులో.. ఉద్యోగంలో చేరిన ఒక నెల తర్వాత రాజీనామా చేసిన ఉద్యోగి గురించి వెల్లడించింది. ఉదయం 10:00 గంటలకు జీతం అందుకున్న ఉద్యోగి.. తన రాజీనామాను ఉదయం 10:05 గంటలకు ఈమెయిల్ ద్వారా పంపినట్లు వెల్లడించింది. ఇటువంటి చర్య మంచిదేనా?, ఇది న్యాయంగా ఉందా? అంటూ హెచ్ఆర్ ప్రశ్నించారు. నువ్వు ఇక్కడే ఉండాలి అనుకోకపోతే.. ఉద్యోగంలో ఎందుకు చేరాలి?, ప్రాసెస్ ప్రక్రియలను ఎందుకు పూర్తి చేయాలి?, ట్రైనింగ్ సమయంలో ఎందుకు మౌనంగా ఉండాలి? అని కూడా హెచ్ఆర్ ప్రశ్నించింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జీతం వచ్చిన వెంటనే.. రాజీనామా చేయడం వెనుక ఉన్న ఉద్దేశ్యం.. జవాబుదారీతనం లేకపోవడం అని కొందరు చెబుతున్నారు. ఆకస్మికంగా ఉద్యోగానికి రాజీనామా చేయడం ఏ మాత్రం సమంజసం కాదని ఇంకొందరు చెబుతుంటే.. ఉద్యోగం నచ్చలేదేమో అని మరికొందరు సమర్థిస్తున్నారు.

## 16 ఏళ్లకే సొంత కంపెనీ.. రెండేళ్లలో రూ.100 కోట్ల సామ్రాజ్యం!




చేయాలనే తపన, ఆలోచించే శక్తి ఉంటే ఎవరైనా అద్భుతాలు చేస్తారు. చదువుకునే వయసులోనే సొంతంగా కోడింగ్ నేర్చుకోవడమే కాకుండా.. కోట్ల విలువైన కంపెనీ స్థాపించింది. ఇంతకీ ఈ ఘనత సాధించినది ఎవరు?, వారు స్థాపించిన కంపెనీ ఏది అనే మరిన్ని ఆసక్తికరమైన విషయాలు ఈ కథనంలో చూసేద్దాం. భారతదేశంలో పుట్టిన 'ప్రాంజలి అవస్థి' చిన్నప్పుడే తన తండ్రి ఉపయోగించే కంప్యూటర్ చూస్తూ.. దాన్ని ఎలా ఉపయోగించాలో నేర్చుకుంది. ఆ తరువాత కోడింగ్ ఎలా రాయాలో నేర్చుకుని.. ఏడేళ్ల ప్రాయానికే సొంతంగా కోడింగ్ రాసింది. 11 సంవత్సరాల వయసులో ప్రాంజలి అవస్థి.. తన కుటుంబంతో అమెరికాలోని ఫ్లోరిడాకు మారింది. అక్కడే కంప్యూటర్ సైన్స్ అండ్ కాంపిటీటివ్ మ్యాథ్స్ కోర్సుల్లో చేరింది. ఆ తరువాత 13 ఏళ్ల వయసుకే ఫ్లోరిడా ఇంటర్నేషనల్ యూనివర్సిటీకి చెందిన న్యూరల్ డైనమిక్స్ ఆఫ్ కంట్రోల్ ల్యాబ్‌లో ఇంటర్న్‌షిప్ చేయడం మొదలుపెట్టింది. ఆ సమయంలో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) గురించి తెలుసుకుంది. ఏఐ సాయంతో చాలా పనులను సులభంగా చేయవచ్చని గ్రహించిన ప్రాంజలి.. డెల్వ్.ఏఐ (Delv.AI) ప్రారంభించింది. ఈ కంపెనీ రూ. 3.5 కోట్లతో.. ముగ్గురు ఉద్యోగులతో మొదలైంది. ప్రస్తుతం దీని విలువ రూ.100 కోట్ల కంటే ఎక్కువ. ఈ సంస్థలో పదిమంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ప్రాంజలి అమెరికాలోని జార్జియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కంప్యూటర్ సైన్స్ చదువుతోంది. ఆమె 'చాట్‌జీపీటీ ఇన్ హ్యాండ్' అనే కొత్త ప్రాజెక్ట్‌లో కూడా పనిచేస్తోంది. ఇది ఒక ఏఐ అసిస్టెంట్. ఇది మాట్లాడటమే కాకుండా మీ కోసం కూడా పని చేయగలదని అవస్థి చెబుతోంది.

## పెరుగుతున్న బంగారం ధరలు: ప్రధాన కారణాలు




బంగారం ధరలు గత కొంత కాలంగా పెరుగుతూనే ఉన్నాయి. ఈ మధ్య కాలంలో గోల్డ్ రేటు మరింత పెరిగి పసిడి ప్రియులను అవాక్కయ్యాలా చేసింది. ఈ స్థాయిలో కనకం ధరలు పెరగడానికి కారణం ఏమిటనే వివరాలు ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరింత పెంచిన సుంకాలు చాలామంది పెట్టుబడిదారుల్లో భయాన్ని రేకెత్తించింది. స్టాక్ మార్కెట్లు కుప్ప కూలుతుంటే.. బంగారం రేటు మాత్రం ఆకాశాన్నంటుతోంది. దీనికి ప్రధాన కారణం పెట్టుబడిదారులు.. గోల్డ్ మీద ఎక్కువగా ఇన్వెస్ట్ చేయడమే అని నిపుణులు భావిస్తున్నారు. 2025 ఆగస్టు 01న గరిష్టంగా రూ. 210 తగ్గి రూ.99,820 (10 గ్రా 24 క్యారెట్స్) వద్ద నిలిచిన గోల్డ్ రేటు.. ఆ తరువాత ఆగస్టు 08 నాటికి రూ. 1,03,310 కు చేరింది. దీన్నిబట్టి చూస్తే పసిడి ధర ఈ మధ్య కాలంలోనే రూ. 3490 పెరిగింది. ఇది బంగారం ధరలు ఏ స్థాయిలో పెరుగుతున్నాయి తెలుపడానికి నిదర్శనం. బంగారు కడ్డీలపై అమెరికా సుంకాలు, బలహీనమైన అమెరికా డాలర్, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు తగ్గింపుపై మార్కెట్ అంచనాలు, ఆర్థిక అనిశ్చితి మధ్య పెరుగుతున్న ప్రపంచ డిమాండ్ వంటివన్నీ గోల్డ్ రేటు పెరగడానికి కారణమవుతున్నాయి. అస్థిర ఆర్థిక పరిస్థితుల్లో బంగారం సురక్షితమైన ఆస్తి. కాబట్టి గోల్డ్ కొనుగోలు చేసే పెట్టుబడిదారుల సంఖ్య కూడా పెరిగింది. ఓ వైపు శ్రావణమాసం.. మరోవైపు వస్తున్న పండుగ సీజన్. ఇవన్నీ కూడా బంగారం ధరలను మరింత పెంచే అవకాశం ఉంది. 2005లో రూ. 7000 వద్ద ఉన్న గోల్డ్ రేటు.. 2025లో రూ. 100000 దాటేసింది. దీన్నిబట్టి చూస్తే దశాబ్దంలో రేటు ఎంతలా పెరిగిందో అర్థం చేసుకోవచ్చు.

## నేపాల్‌లో రెండు మహీంద్రా కార్లు లాంచ్



భారతదేశంలో అమ్ముడవుతున్న మహీంద్రా బీఈ 6, ఎక్స్ఈవీ 9ఈ ఎలక్ట్రిక్ కారు నేపాల్‌లో లాంచ్ అయ్యాయి. NAIMA నేపాల్ మొబిలిటీ ఎక్స్‌పోలో కనిపించిన BE 6 ధర NR 57 లక్షలు (రూ. 35.66 లక్షలు), XEV 9e ధర దాదాపు NR 69 లక్షలు (రూ. 41 లక్షలు). సరికొత్త డిజైన్ కలిగిన మహీంద్రా కొత్త ఎలక్ట్రిక్ కార్లు.. లెవల్ 2+ అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్, పెట్ మోడ్‌తో డ్యూయల్‌జోన్ క్లైమేట్ కంట్రోల్, పవర్డ్ డ్రైవర్ సీటు, ఫ్రంట్ సీట్ వెంటిలేషన్, రికార్డర్ ఫంక్షన్‌తో 360డిగ్రీ కెమెరా, డాల్బీ అట్మోస్‌తో 16స్పీకర్ హర్మాన్ కార్డాన్ సౌండ్ సిస్టమ్, ఆగ్మెంటెడ్ రియాలిటీ హెడ్అప్ డిస్ప్లే వంటి ఫీచర్స్ పొందుతాయి. XEV 9e మూడు స్క్రీన్‌లతో వైడ్‌స్క్రీన్ డిస్‌ప్లే పొందుతుంది. BE 6 వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో & ఆపిల్ కార్ప్లే, కనెక్టెడ్ కార్ టెక్నాలజీతో కూడిన డ్యూయల్ స్క్రీన్ డిస్‌ప్లేతో వస్తుంది. XEV 9e మరియు BE 6 లు 59 kWh మరియు పెద్ద 79 kWh బ్యాటరీ ప్యాక్‌తో వస్తాయి. XEV 9e రేంజ్ 542 కి.మీ (59 kWh) & 656 కి.మీ (79 kWh). BE 6 రేంజ్ 535 కి.మీ (59 kWh) & 682 కి.మీ 79 kWh.




# దేశం-విదేశం

NATIONAL-INTERNATIONAL



## భారత్ అభివృద్ధిని చూసి ట్రంప్ అసూయతో రగిలిపోతున్నారు



**న్యూఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సెటైర్లు వేశారు. భారత్ ఎదుగుదలను చూసి ట్రంప్ అసూయతో రగిలిపోతున్నారని పరోక్షంగా వ్యాఖ్యానించారు. అందుకే టారిఫ్‌ల పేరుతో బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. భారత్ 'సూపర్ పవర్'కానుంది. అన్ని రంగాల్లో విశ్వవిజేతగా నిలుస్తోంది. అలాంటి భారత్ ఎదుగుదలను ఎవరూ ఆపలేరు. భారత్ అభివృద్ధిపై జరుగుతున్న చర్చను చూసి కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. భారత్ ఎదుగుదల వాళ్లకు ఇష్టం లేదు. అందుకే ప్రపంచ దేశాల్లో మేడిన్ ఇండియా ఉత్పత్తుల కొనుగోళ్లు జరగకుండా కుట్ర చేస్తున్నారు. మేడిన్ ఇండియా ఉత్పత్తులు చాలా ఖరీదైనవనే ప్రచారం చేస్తున్నారు. ఆ ప్రచారం వల్ల కొనుగోళ్లు ఆపొచ్చని అనుకుంటున్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. నేను మీకు మాటిస్తున్నా.. ప్రపంచంలోని ఏ శక్తి భారత్ సూపర్ పవర్ అవ్వకుండా ఆపలేదని స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం కొనసాగుతోంది. ఈ యుద్ధానికి రష్యాకు భారత్ పరోక్షంగా సహకరిస్తోందని ట్రంప్ వరుస ఆరోపణలు గుప్పిస్తున్నారు. భారత్.. రష్యా నుంచి చమురు కొనుగోళ్ల విషయంలో భారత్ వెనక్కి తగ్గాలని హెచ్చరించారు. కాదంటే సుంకాల పెంపు ఉంటుందన్న ట్రంప్ పనిలోపనిగా.. భారత దిగుమతులపై 25 శాతం టారిఫ్ విధించారు. అదనంగా పెనాల్టీ విధించారు. అంతేకాదు,రష్యాతో తన ఒప్పందాలను భారత్ నిలిపివేయాలని బెదిరించారు. ఇరు దేశాల మధ్య వ్యాపార,వాణిజ్య ఒప్పందాలు ఇలాగే కొనసాగితే మరింత సుంకాల పెంపు ఉంటుందని అన్నారు. ఫలితంగా భారత ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుందని అన్నారు. ఈ క్రమంలో ట్రంప్ చర్యలను ఉద్దేశిస్తూ రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. ట్రంప్ చర్యలకు ధీటుగా బదులిచ్చారు.



## పుతిన్, ట్రంప్ భేటీ 15న

**వాషింగ్టన్:** ప్రపంచ దేశాలు ఆసక్తికరంగా ఎదురు చూస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధినేత పుతిన్ భేటీకి వేదిక, తేదీ ఖరారయ్యాయి. ఈ నెల 15వ తేదీన అలస్కాలో ఇరువురు నేతలు సమావేశం కాబోతున్నారు. డొనాల్డ్ ట్రంప్ ఈ విషయం స్వయంగా వెల్లడించారు. పుతిన్‌తో తన భేటీ గురించి శనివారం సోషల్ మీడియాలో పోస్టు చేశారు. వచ్చే శుక్రవారం రష్యా అధ్యక్షుడిని కలుసుకోబోతున్నట్లు తెలిపారు. ఇద్దరు నేతలు ముఖాముఖి సమావేశం అవుతుండడం నాలుగేళ్ల తర్వాత ఇదే మొదటిసారి కావడం విశేషం. ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ముగించే దిశగా పుతిన్‌ను ట్రంప్ ఒప్పిస్తారా? అనేది చర్చనీయాంశంగా మారింది. రష్యా నుంచి ముడిచమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై ట్రంప్ టారిఫ్‌ల మోత మోగించారు. భారత ఉత్పత్తులపై ఏకంగా 50 శాతం సుంకాలు విధించారు. అంతేకాకుండా రష్యా ప్రత్యర్థి దేశమైన ఉక్రెయిన్‌పై సైనిక సాయం భారీగా పెంచబోతున్నట్లు ప్రకటించారు. ఈ తరుణంలో ట్రంప్, పుతిన్ భేటీ విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత యూరప్‌లో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న అతిపెద్ద యుద్ధం ఉక్రెయిన్-రష్యా సమరమే. దీనికి సాధ్యమైనంత త్వరగా తెరదించాలని ట్రంప్ పట్టుదలతో ఉన్నారు. పుతిన్‌ను కలుసుకోబోతున్నట్లు ఇటీవల హఠాత్తుగా ప్రకటించి, అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు.

**ఒకప్పటి రష్యా భూభాగమే అలస్కా**

పుతిన్, ట్రంప్ సమావేశానికి అలస్కా వేదిక అవుతుండడం మరో విశేష పరిణామం. అలస్కా 1867 దాకా రష్యా సామ్రాజ్యంలో అంతర్భాగమే. అప్పటి జార్ చక్రవర్తి అలెగ్జాండర్-2 ఈ ప్రాంతాన్ని అమెరికాకు విక్రయించారు. బ్రిటిష్ సైన్యం దీన్ని ఆక్రమిస్తుందన్న భయంతో అప్పటికప్పుడు అమ్మకానికి పెట్టారు. ఎకరాకు ఒక డాలర్ చొప్పున అమ్మేసినట్లు చెబుతుంటారు. 19వ శతాబ్దంలో ప్రపంచంలో ఇది అతిపెద్ద రియల్ ఎస్టేట్ లావాదేవీల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ప్రస్తుతం అలస్కా భూభాగం విలువ 10 బిలియన్ డాలర్లు (రూ.8.75 లక్షల కోట్లు) ఉంటుందని అంచనా. బంగారం సహా సహజ వనరులకు లోటులేని ప్రాంతం అలస్కా. అమెరికా విస్తీర్ణంలో ఐదింట ఒక వంతు అలాస్కా ఉంటుంది. అలస్కాతో రష్యాకు విడదీయరాని అనుబంధం ఉంది.

**ఆగస్టు 15న సమావేశం ఎందుకు?**


ఇక ఇద్దరు కీలక నాయకుల భేటీ కోసం నిర్ణయించిన తేదీకి కూడా చెప్పుకోదగ్గ ప్రాధాన్యం ఉంది. ఆగస్టు 15వ తేదీ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తేదీ అని మనకు తెలుసు. కానీ, ఎక్కువ మందికి తెలియని సంగతి ఏమిటంటే.. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తేదీ ఆగస్టు 15. జపాన్ చక్రవర్తి హిరోహితో లొంగుబాటు ప్రకటనతో ఈ యుద్ధం ముగిసింది. ఈ ఏడాది ఆగస్టు 15న రెండో ప్రపంచ యుద్ధానికి 80 ఏళ్లు పూర్తికాబోతున్నాయి. 1945 ఆగస్టు 15న రెండో ప్రపంచ యుద్ధానికి తెరపడగా సరిగ్గా రెండేళ్లకు ఇండియాకు స్వాతంత్ర్యం లభించింది. జపాన్‌లో మిత్రదేశాల సైన్యాన్ని లార్డ్ లూయిస్ మౌంట్‌బాటెన్ ముందుండి నడిపించారు. విజయం చేకూర్చి పెట్టారు. అదే మౌంట్‌బాటెన్ ఇండియా గవర్నర్ జనరల్ హోదాలో 1947లో స్వాతంత్ర్య దినాన్ని ఆగస్టు 15గా నిర్ణయించారు. అది ఆయనకు ఇష్టమైన తేదీ కావడమే ఇందుకు కారణం. ప్రస్తుతం ఆగస్టు 15వ తేదీన పుతిన్, ట్రంప్ కలుసుకోబోతున్నారు.

## అపోలో వ్యోమగామి జిమ్ లవెల్ కన్నుమూత




**వాషింగ్టన్:** అపోలో 13 మిషన్‌కు నాయకత్వం వహించిన అమెరికా వ్యోమగామి జిమ్ లవెల్ 97 ఏళ్ల వయస్సులో శుక్రవారం కన్నుమూశారు. 'జిమ్ వ్యక్తిత్వం, దృఢ సంకల్పం మన దేశం చంద్రుడిని చేరుకోవడానికి, విషాదాన్ని విజయంగా మార్చడానికి సహాయపడ్డాయి, అప్పటి ఘటన నుంచి మేం ఎంతో నేర్చుకున్నాం. జిమ్ మరణానికి సంతాపం తెలియజేస్తున్నాం'అని నాసా ఒక ప్రకటనలో తెలిపింది. నాసా కార్యకలాపాలు చేపట్టిన మొదటి దశాబ్ద కాలంలో అత్యధికంగా ప్రయాణించిన వ్యోమగాములలో ఒకరు లవెల్. జెమిని 7, జెమిని 12, అపోలో 8, అపోలో 13 మిషన్లలో నాలుగు సార్లు ప్రయాణించారు. 1928లో క్లీవ్‌ల్యాండ్‌లో జన్మించారు లవెల్. 1952లో అమెరికా నేవల్ అకాడెమీలో డిగ్రీ సాధించారు. 1952లో టెస్ట్ పైలట్, 1962లో నాసాలో వ్యోమగామిగా ఎంపికయ్యారు. జెమిని 7, అపోలో 8 వంటి మిషన్లలో ఆయన భాగస్వామిగా ఉన్నప్పటికీ, 1970 నాటి అపోలో 13 మిషన్ మాత్రం లెజెండ్‌గా ఆయన్ను మార్చివేసింది. మూడో యాత్ర సందర్భంగా చంద్రుడిపైకి దిగాక ఆక్సిజన్ సిలిండర్ పేలిపోయింది. దీంతో, అందులోని సిబ్బంది భూమికి సుమారు 2 లక్షల మైళ్ల దూరంలో చిక్కుబడిపోయారు. అయినప్పటికీ ధైర్యాన్ని కోల్పోక ప్రత్యామ్నాయాలను అనుసరించి, అపాయం నుంచి బయటపడ్డారు. 'వాస్తవానికి ఆ మిషన్ విఫలమైంది. దాంతో సాధించింది కూడా ఏమీ లేదు. కానీ, దాని ద్వారా వచ్చిన ఫలితం మాత్రం అద్భుతం. అలాంటి విపత్తును సైతం ధైర్యంగా స్వీకరించి విజయవంతంగా మార్చగల సత్తా ఉందని నిరూపించడమే మేం సాధించిన విజయం'అని లవెల్ రాయిటర్స్‌కు 2010లో ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. తనతోపాటు సహచరులు జాక్ స్విగెర్ట్, ఫ్రెడ్ హాయిజ్‌లు.. గడ్డకట్టించే చలి, ఆకలి, మరో వైపు కేవలం నాలుగు రోజులకు మాత్రమే సరిపడే ఆక్సిజన్ ఉన్నా ఎంతో ధైర్యతో వ్యవహరించామన్నారు. ఆ సమయంలో స్విగెర్ట్.. 'హూస్టన్, మాకో సమస్య వచ్చి పడింది'అంటూ నాసాకు చాలా తేలికైన సందేశమిచ్చారు. దీనినే టామ్ హాంక్స్ 1995 నాటి అపోలో 13 సినిమాలో వాడుకున్నారు. ఆ సినిమాలో లవెల్ పాత్రను టామ్ హాంక్స్ పోషించడం విశేషం. అపోలో 13 మిషన్ పసిఫిక్ సముద్రంలో సురక్షితంగా ల్యాండైంది. అప్పటికే లవెల్ పేరు ప్రపంచమంతటా మారుమోగిపోయింది. ఎన్నో తీవ్ర ఒత్తిళ్ల మధ్య నిబ్బరంగా పనిచేసిన లవెల్ మారుపేరుగా నిలిచారు. 1973లో నాసా నుంచి రిటైరయ్యారు.

## మా అభ్యంతరాలు వినాల్సిందే ..



**కీవ్:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధినేత పుతిన్ మధ్య ఈ నెల 15న జరుగబోతున్న భేటీ పట్ల ఉక్రెయిన్ ప్రెసిడెంట్ జెలెన్‌స్కీ అసహనం వ్యక్తంచేశారు. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా వారిద్దరూ ఏ నిర్ణయం తీసుకున్నా, ఏ ఒప్పందం కుదుర్చుకున్నా అది తమకు సమ్మతం కాబోదని తేల్చిచెప్పారు. ఈ మేరకు శనివారం 'టెలిగ్రామ్'లో పోస్టు చేశారు. రష్యా ఆక్రమణలో ఉన్న తమ భూభాగాలను వదులుకొనే ప్రసక్తే లేదన్నారు. అవి ఏనాటికైనా ఉక్రెయిన్‌లో కలవాల్సిందేనని తేల్చిచెప్పారు. ఒకవేళ వాటిని రష్యాలో అంతర్భాగంగా అమెరికా ప్రభుత్వం అధికారికంగా గుర్తిస్తే సంఘర్షణ మరింత ముదురుతుంది తప్ప తగ్గబోదని స్పష్టంచేశారు. ఉక్రెయిన్ ప్రాదేశిక సమగ్రతపై రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ట్రంప్-పుతిన్ చర్చల్లో ఈ అంశంపై చర్చ జరగదనే భావిస్తున్నామని తెలిపారు. ఉక్రెయిన్-రష్యా మధ్య శాంతి కోసమే ఆ ఇరువురు నేతల చర్చలు పరిమితమైతే బాగుంటుందని వెల్లడించారు. రెండు దేశాల నడుమ శాశ్వత శాంతి సాధ్యం కావాలంటే తమ అభిప్రాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఆక్రమణదారులకు తమ భూమి అప్పగించేందుకు సిద్ధంగా లేమన్నారు. ఉక్రెయిన్ ప్రమేయం లేకుండా ఇతర పక్షాలు తీసుకొనే ఏ నిర్ణయమైనా అది శాంతికి వ్యతిరేకమే అవుతుందన్నారు. పరిష్కారమార్గాలను చంపేసేలా ఎవరూ వ్యవహరించవద్దని జెలెన్‌స్కీ విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్‌లోని ఖేర్సన్ సిటీపై రష్యా సైన్యం శనివారం డ్రోన్లతో దాడికి దిగింది. ఈ ఘటనలో ఇద్దరు ఉక్రెయిన్ పౌరులు మరణించారు. మరో 16 మంది గాయపడ్డారు. జపోరిజియాలో జరిగిన మరో దాడిలో ఇద్దరు మృత్యువాతపడ్డారు. రష్యా సైన్యం 47 డ్రోన్లు ప్రయోగించగా, వాటిలో 16 డ్రోన్లను మధ్యలోనే కూల్చివేశామని ఉక్రెయిన్ వైమానిక దళం ప్రకటించింది. రెండు క్షిపణులు సైతం ప్రయోగించగా, ఒక క్షిపణిని ధ్వంసం చేశామని తెలియజేసింది.

# ఆ సినిమాలో హీరోయిన్ చెల్లెలుగా కనిపించిన నిత్య

పైలట్ కావాలని కలలు కని, అనుకోకుండా కెమెరా ముందు ల్యాండ్ అయింది! సినిమాల్లో గ్లామర్ కంటే టాలెంట్‌తో స్క్రీన్‌పై మెరుస్తోంది హీరోయిన్ నిత్యా మీనన్. ఆ విషయాలే మీ కోసం...

**అలా కెరీర్‌లో..**

తెలుగు ప్రేక్షకులు కూడా బాగా దగ్గరైన నటి నిత్యా మీనన్. 'అలా మొదలైంది' సినిమాతో తెలుగు తెరపై చెరగని ముద్ర వేసింది. ఎన్టీఆర్‌తో 'జనతా గ్యారేజ్', అల్లు అర్జున్‌తో 'సన్ ఆఫ్ సత్యమూర్తి', పవన్ కల్యాణ్‌తో 'భీమ్లా నాయక్' వంటి సినిమాలు చేసినా, గ్లామరస్ కమర్షియల్ హీరోయిన్‌గా కాకుండా, మంచి నటిగా గుర్తింపు తెచ్చుకుంది.

**ఉత్తమ నటిగా జాతీయ అవార్డు**

మలయాళీ అయినా, పుట్టి పెరిగిందంతా బెంగళూరులోనే. పైలట్ కావాలనేది చిన్ననాటి కల. అయితే ఏవియేషన్ ఫీల్డ్ ఆకర్షణీయంగా లేదని భావించి, మనసు సినిమాలవైపు మళ్లింది. పూణెలోని ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో సినిమాటోగ్రఫీ కోర్సు చేసింది. కానీ డైరెక్టర్ నందిని రెడ్డి పరిచయంతో హీరోయిన్ అయింది. గత ఏడాది ధనుష్‌తో నటించిన 'తిరు' సినిమాకు జాతీయ ఉత్తమ నటి అవార్డు సాధించింది.

**ఐదు భాషలు మాట్లాడగలదు**

నిత్యా తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో కూడా అనర్గళంగా మాట్లాడ గలదు. 'సినిమా రంగంలో నటీనటుల, యూనిట్ సభ్యుల అనారోగ్యాలపై చాలామంది పట్టించుకోరు, కాల్షీట్స్ ప్రకారం పనిని పూర్తి చేయాలనుకుంటారు. కానీ, నేను మాత్రం సహచర నటులు, సహవాసుల పట్ల కొద్దిగా అయినా మానవత్వం చూపించాలని నమ్ముతాను' అని ఓ ఇంటర్వ్యూలో చెప్పింది.

**పీరియడ్స్ టైంలో అలా..**

మిస్కిన్ దర్శకత్వంలో 'సైకో' సినిమాలో నటించేటప్పుడు, షూటింగ్ మొదటి రోజే తాను పీరియడ్స్‌లో ఉన్నానని, నొప్పితో బాధపడుతూ మిస్కిన్ దగ్గరకు వెళ్లి చెప్పిందట! 'మిస్కిన్ ఆ రోజు విశ్రాంతి తీసుకోవాలని చెప్పాడు. అతను అర్థం చేసుకుని ప్రవర్తించిన తీరు మరచిపోలేను' అని తెలిపింది. దాదాపు ముప్పై ఐదు ఏళ్లు పూర్తి చేసుకున్నప్పటికీ ఇప్పటికీ పెళ్లి చేసుకోలేదని చాలామంది అడుగుతుంటారు.

**ఎన్నోసార్లు హార్ట్‌బ్రేక్**

దీనికి నిత్యా స్పందిస్తూ – 'చాలాసార్లు హార్ట్ బ్రేక్ అయ్యింది. అందుకే నాకు ఇంకా కొంత టైం కావాలి' అని చెప్పింది. చాలామందికి తెలియని విషయం ఏమిటంటే – చిన్నతనంలోనే 'హనుమాన్' అనే సినిమాలో బాల నటిగా నటించింది. ఆ సినిమాలో టబు చెల్లెలుగా కనిపిస్తుంది.





# వీకెండ్ వర్కవుట్..

## ఓకే ఫోటోలో మెగా హీరోలు!

మెగా హీరోలంతా ఓకే చోట సందడి చేశారు. జిమ్‌లో చెమటోడ్చుస్తూ కనిపించారు. ఈ ఫోటోను వరుణ్ తేజ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఈ వీకెండ్‌లో ఇలా అంటూ క్యాప్షన్ కూడా రాసుకొచ్చారు. ఇది కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఫ్యాన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. రామ్ చరణ్ పెద్ది లుక్‌లో కనిపించడంతో అభిమానులు ఏకంగా హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ చేస్తున్నారు. ఈ పిక్ మెగా ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. కాగా.. రామ్ చరణ్ ప్రస్తుతం పెద్ది సినిమాతో బిజీగా ఉన్నారు. ఈ చిత్రానికి ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో చెర్రీ సరసన బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఉత్తరాంధ్ర నేపథ్యంలో స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. మరోవైపు వరుణ్ తేజ్ మేర్లపాక గాంధీ దర్శకత్వంలో నటిస్తున్నారు. సాయి దుర్గా తేజ్ నటిస్తోన్న సంబరాల ఏటిగట్టుకు రోహిత్ కేపీ దర్శకత్వం వహిస్తున్నారు.





# తన్మయత్వంలో గేమ్ ఛేంజర్ బ్యూటీ

బాలీవుడ్ జంట సిద్ధార్థ్ మల్హోత్రా- కియారా అద్వాణీ పట్టలేనంత సంతోషంలో ఉంది. కారణం.. వీరికి ఈ ఏడాది జూలైలో పండంటి ఆడబిడ్డ జన్మించింది. అప్పటినుంచి పసిపాపతోనే వీలైనంత ఎక్కువ సమయం గడుపుతున్నారు. తొలిసారి మాతృత్వాన్ని అనుభవిస్తున్న కియారాకు అమ్మతనం కొత్తగానూ, తన్మయత్వంగానూ ఉంది.

## ఈ డీల్ బాగుంది..

తన ఫీలింగ్స్‌ను సోషల్ మీడియా వేదికగా ఇలా రాసుకొచ్చింది.. నేను నీ డైపర్లు మారుస్తున్నాను.. నువ్వేమో నా ప్రపంచాన్నే మార్చేశావు. ఈ డీల్ చాలా బాగుంది అని రాసుకొచ్చింది. దీనికి కళ్లలో నీళ్లు తిరుగుతున్న ఎమోజీ, చేతితో హార్ట్ సింబల్ చూపిస్తున్న ఎమోజీని జత చేసింది. సిద్ధార్థ్ మల్హోత్రా, కియారా అద్వానీ.. 2021లో వచ్చిన 'షేర్షా ' సినిమాలో కలిసి నటించారు. అప్పుడు మొదలైన స్నేహం తర్వాత ప్రేమగా మారింది. 2023లో వీరు పెద్దల్ని ఒప్పించి పెళ్లి చేసుకున్నారు.

## సినిమా

రెండేళ్లకే పాప పుట్టడంతో ఆనందంలో తేలియాడుతున్నారు. సినిమాల విషయానికి వస్తే.. కియారా చివరగా గేమ్ ఛేంజర్ సినిమాలో కనిపించింది. ప్రస్తుతం ఈమె హీరోయిన్‌గా నటించిన 'వార్ 2' ఆగస్టు 14న థియేటర్లలోకి రానుంది. అలాగే యశ్ టాక్సిక్ మూవీలోనూ యాక్ట్ చేస్తోంది. సిద్ధార్థ్ విషయానికి వస్తే ఇతడు ప్రస్తుతం పరమ్ సుందరి మూవీ చేస్తున్నాడు. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీ ఆగస్టు 29న విడుదల కానుంది.

# కోరిక నెరవేరేనా?

సాధారణంగా హీరోయిన్లు పలానా హీరో సరసన నటించాలని కోరుకుంటుంటారు. అయితే తాజాగా ఓ స్టార్ హీరోనే తనకు జంటగా పలానా హీరోయిన్ అయితే బాగుంటుందని చెప్పడం విశేషం. ఆ హీరో ఎవరో కాదు శివకార్తికేయన్. వరుస విజయాలతో స్టార్ హీరోగా రాణిస్తున్న ఈయన ప్రస్తుతం ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో యాక్ట్ చేస్తున్న మదరాశి చిత్ర నిర్మాణం చివరి దశకు చేరుకుంది. ఇందులో రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది.

## సినిమాలు

సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్ హీరోగా నటిస్తున్న పరాశక్తి షూటింగ్ కూడా శరవేగంగా జరుపుకుంటోంది. రవి మోహన్ ప్రతినాయకుడిగా నటిస్తున్న ఇందులో అధర్వ మురళి ముఖ్యపాత్రను పోషిస్తున్నారు. శ్రీలీల కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కాగా తర్వాత శివకార్తికేయన్ వెంకట్ ప్రభు దర్శకత్వంలో నటించడానికి సిద్ధమవుతున్నట్లు తాజా సమాచారం. ఈ మూవీ షూటింగ్ అక్టోబర్ నుంచి ప్రారంభమవుతుందని తెలుస్తోంది.

## గతంలో మిస్..

ఇది టైమ్ ట్రావెలింగ్‌తో కూడిన సైన్స్ ఫిక్షన్ జానర్‌లో సాగే కథా చిత్రమని భోగట్టా! ఈ చిత్రంలో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్ నటిస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని శివకార్తికేయన్ వ్యక్తం చేశాడట! దీంతో ఆమెను ఒప్పించే దిశగా చర్చలు జరుగుతున్నాయంటూ ఓ వార్త సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఈమె ఇంతకుముందే మదరాశి చిత్రంలో శివకార్తికేయన్‌తో జత కట్టాల్సి ఉంది. పలు కారణాల రీత్యా ఆ అవకాశాన్ని మృణాల్ జార విడుచుకుందని ప్రచారం జరిగింది. మరి ఈ సారైనా శివ కార్తికేయన్ సరసన నటిస్తుందో? లేదో? వేచి చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com